www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -207 శనివారం14 నవంబర్ 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటి మళ్లింపుపై విచారణ జరపాలి : కవిత డిమాండ్

ఫామ్‌హౌస్‌కు కెనాల్ ఉందా? లేదా? అనే అంశంపై బీఆర్ఎస్ స్పష్టతనివ్వాలన్న కవిత

గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతితో తనకు ఎలాంటి సంబంధం లేదని వ్యాఖ్య

సిద్ధిపేటలో టీఆర్ఎస్ కార్యాలయానికి భూమిపూజ చేసిన కవిత దంపతులు



నవంబర్ 13: (ప్రజావినికిడి): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటి మళ్లింపు వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరపాలని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఈరోజు సిద్దిపేట జిల్లా పర్యటనకు వచ్చిన కవిత, తన భర్తతో కలిసి పార్టీమిగతా 2లో...

పెట్టుబడులే లక్ష్యంగా భారత్ సమ్మిట్

తెలంగాణను పెట్టుబడులకు అనుకూల కేంద్రంగా పరిచయం చేయడమే ఉద్దేశం : సీఎం రేవంత్‌రెడ్డి

యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై ప్రత్యేక దృష్టి

70 దేశాల నుంచి వెయ్యి మంది ప్రతినిధుల హాజరు

ప్రతినిధుల వీసాల తిరస్కరణపై కేంద్రంపై విమర్శలు



హైదరాబాద్: నవంబర్ 13: (ప్రజావినికిడి):
తెలంగాణ రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులకు అనుకూలమైన కేంద్రంగా పరిచయం చేయడంతో పాటు రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడమే భారత్ సమ్మిట్ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమ్మిట్‌కు వివిధ దేశాల నుంచి హాజరవుతున్న ప్రతినిధుల వీసాలను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించడం సరికాదని ఆయనమిగతా 2లో...

షరతులు పెడితే పెట్టుబడులు వస్తాయా?

పెట్టుబడిదారులకు రక్షణ చట్టం తెస్తాం

40 అంశాలపై సీఐఐ సదస్సులో చర్చలు..

మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు



విశాఖపట్నం నవంబర్ 13(ప్రజావినికిడి):
షరతులు విధిస్తే పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి వస్తారా? పెట్టుబడులు ఎలా ఆకర్షించగలమనే అంశాలను దృష్టిలో ఉంచుకుని ముందుకెళ్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పెట్టుబడిదారులకు రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నట్లు వెల్లడించారు. విశాఖపట్నంలో శుక్రవారం ముగిసిన రెండు రోజుల 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు అనంతరం ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ భూములు, మౌలిక సదుపాయాలు పొందినప్పటికీ పరిశ్రమలు ఏర్పాటు చేయని సంస్థలపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందన్న మీడియా ప్రశ్నకు ఆయన స్పందించారు. పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం కేటాయించిన ప్రతి ఎకరా భూమిని, కుదుర్చుకున్న ప్రతి అవగాహన మిగతా 2లో...



మోదీ నా ఫోన్ ట్యాప్ చేస్తున్నారు

రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు

దేశద్రోహి ఎవరో తేల్చుదాం.. చర్చకు రండి

వెంట టెలిప్రాంప్టర్ తెచ్చుకోండంటూ ఎద్దేవా

సోనియాను బీజేపీ నేతలూ అభిమానిస్తారు

'ఆత్మకథ'పై భక్తులు ఎంత ఎక్కువ కామెంట్లు చేస్తే అంత మంచిదని వ్యాఖ్య

తెలంగాణలో గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం పాలసీ

శనివారం నుంచి అమలు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి

రాహుల్ గాంధీ సమక్షంలో నిబంధనలు, సంక్షేమ పథకాల ప్రకటన

లక్షలాది మంది గిగ్ వర్కర్లకు భరోసా కల్పించేలా ప్రభుత్వం ప్రత్యేక చట్టం

నవంబర్ 13: (ప్రజావినికిడి):
తెలంగాణలో గిగ్ వర్కర్ల సంక్షేమం, సామాజిక భద్రత కోసం రూపొందించిన ప్రత్యేక పాలసీని శనివారం (నవంబరు 14) నుంచి అమల్లోకి తీసుకురానున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో దాదాపు ఆరు లక్షల మంది గిగ్ వర్కర్లకు ఈ విధానం ద్వారా ప్రయోజనం కల్పించనున్నట్లు తెలిపారు.
హైదరాబాద్‌లో శుక్రవారం మీడియాతో మాట్లాడిన సీఎం.. గిగ్ వర్కర్ల సమక్షంలో ఈ పాలసీనిమిగతా 2లో...



రూ.100 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం

రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటనపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

నిరుద్యోగులపై దాడులు, హైడ్రా కూల్చివేతలపై రాహుల్ ఎందుకు మాట్లాడరన్న కేటీఆర్

భారత్ సమ్మిట్ కోసం రూ.100 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారని ఆరోపణ

బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై దాడి జరిగినా స్పందించలేదని విమర్శ

2లో.



అసోంలో ఘోర రోడ్డు ప్రమాదం.. 23 మంది దుర్మరణం

మినీ బస్సును ఎదురుగా వచ్చి బలంగా ఢీకొట్టిన కంటైనర్ లారీ

మృతుల్లో ఎక్కువ మంది పాఠశాల కాలేజీ విద్యార్థులు

బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అసోం సీఎం ఆదేశం



2లో.

పంచాయితీ పోరుకు నోటిఫికేషన్

నవంబర్ 15 నుంచి 17 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకరణ

నవంబర్ 26న పోలింగ్, అదే రోజు మధ్యాహ్నం నుంచి ఓట్ల లెక్కింపు

షెడ్యూల్ విడుదలతో గ్రామాల్లో వేడెక్కిన రాజకీయ వాతావరణం

అమరావతి నవంబర్ 13:(ప్రజావినికిడి):
ఏపీలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. రాష్ట్రంలో తొలి విడత ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ప్రకటనతో పల్లెల్లో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేయాలనుకునే అభ్యర్థులు నామినేషన్ల దాఖలుకు సిద్ధమవుతున్నారు.మిగతా 2లో...



ఇంధన సంక్షోభాన్ని అధిగమించాం

గత దశాబ్దంలో తీసుకున్న చర్యలతోనే సాధ్యమైంది: కర్ణాటకలో ప్రధాని మోడీ

రూ.15,600 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

బెంగళూరులో మెట్రో పింక్‌లైన్ ప్రారంభం..

వందేభారత్ రైలుకు పచ్చజెండా..

మైసూరులో ప్లానిటోరియం ప్రారంభం



బెంగళూరు నవంబర్ 13:(ప్రజావినికిడి):
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కర్ణాటక పర్యటనలో భాగంగా రాష్ట్రంలో రూ.15,600 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. బెంగళూరులో మెట్రో రైలు పింక్‌లైన్‌ను ప్రారంభించడంతో మిగతా 2లో...

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

మోదీ నా ఫోన్ ట్యాప్ చేస్తున్నారు

రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు

న్యూఢిల్లీ, నవంబర్ 13: (ప్రజావినికిడి):

ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం తన ఫోన్‌ను ట్యాప్ చేయిస్తోందని, ఈ విషయం మోదీకి కూడా తెలుసునని విపక్షనేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. తన చేతుల్లోని ఫోన్‌ను పైకి ఎత్తి చూపుతూ.. మోదీపై ఆరోపణలకు సంబంధించిన అన్ని ఆధారాలూ తన ఫోన్‌లో ఉన్నాయని రాహుల్ నొక్కిచెప్పారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా శుక్రవారం నిర్వహించిన 'ఆస్క్ మీ' ఆన్‌లైన్ చర్చాగోష్ఠి కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ, తాను ఎక్స్‌లో పోస్టు చేసిన వీడియోల్లో రాహుల్ ఈ ఆరోపణలు చేశారు. ఇద్దరిలో "ఎవరు దేశద్రోహి?" అనేది తేల్చేందుకు మోదీ తనతో బహిరంగ చర్చకు రావాలని రాహుల్ మరోసారి సవాలు విసిరారు. మోదీ వచ్చి.. ముఖాముఖిగా చర్చిస్తే విదేశీ శక్తుల నియంత్రణలో ఉన్నదెవరు? దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో పాలు పంచుకుంటున్నదెవరు? అనేవి తేటతెల్లమవుతాయని వ్యాఖ్యానించారు. "ప్రధాని మోదీకి ఈ విషయం తెలుసు, ఎందుకంటే ఆయనే నా ఫోన్‌ను ట్యాప్ చేయించారు" అని ఆరోపించారు.

మోదీ ముఖాముఖి చర్చిస్తే ఆయన ప్రధాని పదవిలో కొనసాగలేరని, ఆయన రాజకీయ జీవితం ముగిసిపోతుందని.. ఈ విషయం మోదీకి కూడా తెలుసునని వ్యాఖ్యానించారు. మోదీతో తన బహిరంగ చర్చకు న్యాయనిర్ణేతలుగా అదానీ, సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ ఉన్నా తనకు అభ్యంతరం లేదని పేర్కొన్నారు. మోదీ మునుపటిలాగా తనపై కామెంట్లు చేయకపోవచ్చునని, ఎందుకంటే ఆయన తీవ్ర ఒత్తిడిలో, భయంలో ఉన్నారని.. జాగ్రత్తగా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. "మీ సొంత గోదీ మీడియా నిర్వహించిన దీపావళి సమ్మేళంలోనూ మీరు టెలిప్రాంప్టర్ ద్వారానే మాట్లాడారు. అది మీ వేదికే.. అక్కడ ఉన్నదీ మీ జనమే.. అయినా మీకు మాట్లాడేందుకు స్క్రిప్ట్ అవసరపడింది. మిమ్మల్ని ఒత్తిడి ఆవహించినట్లే అనిపిస్తోంది" అని మోదీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ముఖాముఖి చర్చ కోసం మోదీ తన వెంట టెలిప్రాంప్టర్ తెచ్చుకోవొచ్చునంటూ ఎద్దేవా చేశారు. మోదీ తనతో బహిరంగ చర్చకు రావాలంటూ రాహుల్ సవాలు చేయడం గత 12 రోజుల్లో ఇది ఏడోసారి. 'ఆస్క్ మీ' కార్యక్రమం సందర్భంగా సోనియా ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ లవ్ ఆఫ్ జర్నీ'పై బీజేపీ నేతలు విమర్శలు చేస్తున్నారు కదా? అని ప్రశ్నించగా.. "భక్తులు ఈ పుస్తకంపై ఎంత ఎక్కువగా కామెంట్లు చేస్తే అంత మంచిది" అని రాహుల్ వ్యాఖ్యానించారు. బీజేపీ నేతల్లో ఎంతోమంది సోనియా గాంధీని అభిమానిస్తారని.. దురదృష్టవశాత్తు పైకి చెప్పలేరని పేర్కొన్నారు. '..ఎ లవ్ ఆఫ్ జర్నీ' గొప్ప పుస్తకం అని, బీజేపీ నేతలు ఈ పుస్తకాన్ని చదువుతున్నారని చెప్పారు. కాగా మోదీపై రాహుల్ ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలను బీజేపీ ఖండించింది. రాహుల్‌కు అబద్ధాలు చెప్పడం అలవాటుగా మారిందని.. రోజూ ఏదో ఒక అబద్ధమాడనిదే ఆయన ఉండలేరని బీజేపీ అధికార ప్రతినిధి తుహిన్ సిన్హా విమర్శించారు. ఇక మోదీకి రాహుల్ విసిరిన బహిరంగ చర్చ సవాలును బీజేపీ తిరస్కరించింది. పార్లమెంట్ లో జరగనున్న చర్చ నుంచి రాహుల్ తప్పించుకోవాలనుకుంటున్నారని కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ ఆరోపించారు. చర్చలకు వేదికగా పార్లమెంటు ఉండనే ఉందని.. లోక్‌సభలో రాహుల్ గాంధీ ప్రవర్తన హుందాగా ఉండాలని పేర్కొన్నారు.

పంచాయితీ పోరుకు నోటిఫికేషన్

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. తొలి విడత ఎన్నికల ప్రక్రియ నవంబర్ 15న నామినేషన్ల స్వీకరణతో ప్రారంభం కానుంది. అభ్యర్థులు నవంబర్ 17వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు తమ నామినేషన్ పత్రాలను సమర్పించవచ్చు. దాఖలైన నామినేషన్లను నవంబర్ 18న అధికారులు పరిశీలిస్తారు. తిరస్కరణకు గురైన నామినేషన్లపై అప్పీల్ చేసుకునేందుకు నవంబర్ 19, 20 తేదీల్లో అవకాశం కల్పించారు.నామినేషన్ల ఉపసంహరణకు నవంబర్ 21ని తుది గడువుగా నిర్ణయించారు. అదే రోజు సాయంత్రం పోటీలో నిలిచే అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు. తొలి విడత పోలింగ్‌ను నవంబర్ 26న నిర్వహిస్తారు. పోలింగ్ ముగిసిన వెంటనే, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడిస్తారు. ఏవైనా కారణాలతో పోలింగ్ రద్దయిన కేంద్రాల్లో నవంబర్ 27న రీపోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

తెలంగాణలో గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం పాలసీ

మొదటిపేజీ తరువాయి

ప్రకటించేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని రాష్ట్రానికి ఆహ్వానించినట్లు వెల్లడించారు. భారత్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు రాహుల్ గాంధీ శుక్రవారం హైదరాబాద్‌కు రానున్నారు. శనివారం ఆయన గిగ్ వర్కర్లతో సమావేశం కానున్నారు.ఈ సందర్భంగా గిగ్ వర్కర్ల సంక్షేమం, సామాజిక భద్రత కోసం ప్రభుత్వం రూపొందించిన నియమ నిబంధనలు, సంక్షేమ పథకాలను రాహుల్ గాంధీ ప్రకటించనున్నారు. రాష్ట్రంలోని లక్షలాది మంది గిగ్ వర్కర్లకు భరోసా కల్పించేలా ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ చట్టం అమలుకు అవసరమైన నిబంధనలు, పథకాలను కూడా ప్రభుత్వం సిద్ధం చేసింది.

అసోంలో ఘోర రోడ్డు ప్రమాదం..
23 మంది దుర్మరణం

నవంబర్ 13:(ప్రజావినికిడి):

అసోంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కజిరంగా సమీపంలోని జాతీయ రహదారిపై ప్రయాణికులతో వెళుతున్న మినీ బస్సు, కంటైనర్ ట్రక్కు ముఖాముఖి ఢీకొన్న ఘోర ప్రమాదంలో కనీసం 23 మంది దుర్మరణం పాలయ్యారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నట్లు సమాచారం అందుతోంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బొకాఖాట్ నుంచి నాగావ్ వైపు వెళుతున్న మినీ బస్సు (ట్రావెలర్) కజిరంగా కోహోరా పరిధిలోని హథీకులి టీ ఎస్టేట్ సమీపంలో గల రంగాజన్ వద్ద జాతీయ రహదారి 715పై ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఎదురుగా వేగంగా వస్తున్న కంటైనర్ ట్రక్కును మినీ బస్సు బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు మినీ బస్సు పూర్తిగా నుజ్జునుజ్జయి ప్రయాణికులు లోపలే ఇరుక్కుపోయారు.సమాచారం అందుకున్న వెంటనే స్థానిక ప్రజలు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. ప్రమాదం జరిగిన సమయంలో వాహనం నుంచి మృతదేహాలను వెలికితీసేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. తొలుత ఏడుగురు మరణించినట్లు సమాచారం వచ్చినప్పటికీ, సహాయక చర్యలు ముమ్మరం చేసే కొద్దీ మృతుల సంఖ్య 23కు చేరింది.ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో సుమారు 27 నుంచి 35 మందికి పైగా ప్రయాణికులు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది కళాశాల విద్యార్థినులతో పాటు కజిరంగా హైస్కూల్ విద్యార్థులు ఉన్నట్లు తెలుస్తోంది. గాయపడిన పలువురిని వెంటనే స్థానిక కోహోరా మోడల్ ఆసుపత్రికి తరలించారు. వారిలో పరిస్థితి విషమంగా ఉన్న బాధితులను మెరుగైన వైద్యం కోసం జోర్హాట్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు.నేషనల్ పార్క్ పరిసర ప్రాంతాల్లో నిర్దేశించిన వేగ పరిమితి నిబంధనలను ఉల్లంఘించి మినీ బస్సు మితిమీరిన వేగంతో వెళ్లడమే ఈ ఘోర ప్రమాదానికి కారణమని ప్రాథమిక దర్యాప్తులో పోలీసులు గుర్తించారు. అతివేగం కారణంగానే డ్రైవర్ నియంత్రణ కోల్పోయి ఎదురుగా వస్తున్న కంటైనర్‌ను ఢీకొట్టినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేపట్టారు.ఈ దుర్ఘటనపై అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి అతుల్ బోరా వెంటనే ప్రమాద స్థలానికి చేరుకుని సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షించాలని ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు.

పెట్టుబడులే లక్ష్యంగా భారత్ సమ్మిట్

మొదటిపేజీ తరువాయి

అభిప్రాయపడ్డారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రశ్నించినంత మాత్రాన దేశద్రోహులుగా ముద్ర వేయడం తగదన్నారు. బీజేపీని వ్యతిరేకించడం అంటే దేశాన్ని వ్యతిరేకించడం కాదని స్పష్టం చేశారు.

శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఢిల్లీ, బెంగళూరు, చెన్నై నగరాల్లో సన్నాహక కార్యక్రమాలు నిర్వహించామని, త్వరలో ముంబయి, అహ్మదాబాద్‌లోనూ నిర్వహిస్తామని వెల్లడించారు. భారత్ సమ్మిట్‌కు 70 దేశాల నుంచి సుమారు వెయ్యి మంది ప్రతినిధులు హాజరయ్యారని తెలిపారు.

వివిధ రంగాలకు చెందిన నిపుణులు, ప్రముఖులు, జర్నలిస్టులను ఆహ్వానించి రెండు రోజులపాటు సెమినార్లు, చర్చలు నిర్వహించడంలో తప్పేముందని సీఎం ప్రశ్నించారు. తెలంగాణలోని పారిశ్రామిక విధానాలు, వాతావరణ పరిస్థితులు, మౌలిక సదుపాయాలు, మానవ వనరుల గురించి ప్రతినిధులకు వివరించడమే ఈ సమావేశాల ఉద్దేశమన్నారు. ఇక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకున్న ప్రతినిధులు తమ దేశాలకు తిరిగి వెళ్లిన తర్వాత తెలంగాణకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారతారని ఆశాభావం వ్యక్తం చేశారు.



రాష్ట్రంలో పెట్టుబడులను పెంచి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు తెలంగాణ ఆర్థిక వ్యవస్థను మూడు ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీసుకెళ్లడం ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను బీజేపీ, బీఆర్ఎస్ నేతలు గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదన్నారు. భారత్ సమ్మిట్‌ను భారత్ వ్యతిరేక సమావేశంగా అభివర్ణించడం అర్థరహితమని విమర్శించారు.

రాహుల్ రాకపై విమర్శలెందుకు?

భారత్ సమ్మిట్ ముగింపు సందేశం ఇచ్చేందుకు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ హైదరాబాద్‌కు వస్తున్నారని సీఎం తెలిపారు. రాష్ట్రంలో గిగ్ వర్కర్ల పాలసీని శనివారం నుంచి అమలు చేయనున్నామని, ఈ విధానానికి సంబంధించిన వివరాలను వెల్లడించేందుకు రాహుల్‌గాంధీ వస్తున్నారని చెప్పారు. ఆయన పర్యటనపై బీజేపీ, బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేయడాన్ని తప్పుబట్టారు.

ఢిల్లీలో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ హాజరైతే స్వాగతించిన బీజేపీ నేతలు, తెలంగాణలో రాహుల్‌గాంధీ మాట్లాడటాన్ని ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు. మోదీ ఏం చేసినా సరైనదేనని, రాహుల్‌గాంధీ ఏం చేసినా తప్పేనని ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. రాహుల్‌గాంధీ ప్రజల హృదయాల్లో ఉన్న నాయకుడని పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు చర్చలే మార్గం

ప్రపంచంలో శాంతిని నెలకొల్పాలంటే చర్చలు, పరస్పర సహకారం అవసరమని రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్య విలువలు క్షీణిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో చర్చల ద్వారా సమస్యలకు పరిష్కారాలు కనుగొనవచ్చన్నారు. భారత్ సమ్మిట్‌కు హాజరయ్యే ప్రతినిధుల వీసాలను తిరస్కరించడం సరైన చర్య కాదని, దీనికి బీజేపీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

సమావేశంలో పాల్గొన్న కేంద్ర మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సమ్మిట్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నాలను అభినందించారు. గ్లోబల్ సౌత్ దేశాలను ఒక వేదికపైకి తీసుకురావడంలో భారత్ కీలక పాత్ర పోషించాలని అన్నారు. వాతావరణ మార్పులు, పేదరిక నిర్మూలన వంటి ఉమ్మడి సమస్యలపై దేశాల మధ్య సహకారం పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు
నీటి మళ్లింపుపై విచారణ జరపాలి

మొదటిపేజీ తరువాయి

నూతన కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు.

కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు ప్రత్యేకంగా కెనాల్ ఉందా లేదా అనే విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ స్పష్టం చేయాలని కవిత ప్రశ్నించారు. మౌనంగా ఉన్నంత మాత్రాన నిజాలు అబద్ధాలు కావని ఆమె పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతితో తనకు ఎలాంటి సంబంధం లేదని ఈ సందర్భంగా ఆమె తేల్చిచెప్పారు. ప్రజల తరఫున తప్పులను ఎత్తిచూపుతూ ప్రశ్నిస్తుంటే, తనపై ఎదురుదాడి చేయడం సరైంది కాదన్నారు.

తన వ్యక్తిగత ఆస్తులకు సంబంధించి వస్తున్న విమర్శలపై స్పందిస్తూ కవిత తీవ్రస్థాయిలో సవాల్ విసిరారు. "నేను.. నా అఫిడవిట్‌లో చూపినదానికంటే ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా.. ప్రజలకు రాసిస్తా" అని ఆమె స్పష్టం చేశారు.

రూ.100 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం

రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటనపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

నవంబర్ 13: (ప్రజావినికిడి):

హైదరాబాద్‌లో జరిగే 'భారత్ సమ్మిట్ 2026'లో పాల్గొనేందుకు వస్తున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పర్యటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'ఎక్స్' వేదికగా రాహుల్ గాంధీకి పలు సూటి ప్రశ్నలు సంధిస్తూ విమర్శలు గుప్పించారు.

ఉద్యోగాల కోసం పోరాడుతున్న నిరుద్యోగ యువతపై కాంగ్రెస్ పోలీసులు దాడులు చేసినప్పుడు రాహుల్ ఎక్కడున్నారని కేటీఆర్ నిలదీశారు. లగచర్లలో గిరిజన మహిళలపై దాడులు జరిగినప్పుడు, హైడ్రా బుల్డోజర్లతో సామాన్యుల ఇళ్లను కూల్చివేస్తుంటే రాహుల్ ఢిల్లీలో నిద్రపోతున్నారా? అని ప్రశ్నించారు. కంచ గచ్చిబౌలి హెచ్‌సీయూ భూముల్లో వేలాది చెట్లను నరికివేయడం, 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లోకి చేర్చుకోవడం, అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ మహిళా ప్రజాప్రతినిధులపై జరిగిన దాడి ఘటనలపై రాహుల్ ఎందుకు నోరు మెదపలేదని నిలదీశారు. తెలంగాణ ప్రజల సొమ్ము దాదాపు రూ. 100 కోట్లతో ఈ ప్రచార ఆర్భాటం చేస్తున్నారని ఆరోపించారు.

ఇంధన సంక్షోభాన్ని అధిగమించాం



మొదటిపేజీ తరువాయి

పాటు పలు మౌలిక వసతుల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. రైల్వే, విద్యుత్, పునరుత్పాదక ఇంధనం, పెట్రోలియం, వ్యర్థాల నిర్వహణ రంగాలకు సంబంధించిన ప్రాజెక్టులు ఇందులో ఉన్నాయి.శుక్రవారం బెంగళూరులోని ప్రశాంతి కుటీరం స్వర్ణోత్సవ కార్యక్రమంలో మోడీ పాల్గొన్నారు. స్వామి వివేకానంద యోగా అనుసంధాన సంస్థ (ఎస్-వ్యాస) ఆధ్వర్యంలోని ఈ సంస్థలో గోల్డెన్ జూబ్లీ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌కు శంకుస్థాపన చేశారు. తిరువనంతపురంలో సంస్థ ఆఫ్ క్యాంపస్‌ను ప్రారంభించారు.

మెట్రో పింక్‌లైన్ ప్రారంభం

బెంగళూరులో కలేనా అగ్రహార నుంచి తావరకెరె వరకు నిర్మించిన మెట్రో పింక్‌లైన్‌ను ప్రధాని ప్రారంభించారు. సుమారు రూ.3,470 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ మార్గంలో ఆరు స్టేషన్లు ఉన్నాయి. అనంతరం తావరకెరె నుంచి ఐఐఎం బెంగళూరు మెట్రో స్టేషన్ వరకు ప్రయాణించారు. ఈ మార్గం అందుబాటులోకి రావడంతో నగర ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడనున్నాయి.

వందేభారత్ రైలుకు పచ్చజెండా

బెంగళూరు-మంగళూరు-మడ్గావ్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రధాని ప్రారంభించారు. ఈ రైలు ద్వారా కర్ణాటక తీర ప్రాంతాలతో పాటు గోవాకు వేగవంతమైన రైలు ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి రానుంది. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద అభివృద్ధి చేసిన చామరాజనగర్, చిక్కమగళూరు, సకలేశ్‌పూర్, సుబ్రహ్మణ్య రోడ్ రైల్వే స్టేషన్లను కూడా జాతికి అంకితం చేశారు.

మైసూరులో ప్లానిటోరియం

అనంతరం మైసూరుకు చేరుకున్న మోడీ భారత్ వన్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడే ఏర్పాటు చేసిన కాస్మోస్-మైసూరు ప్లానిటోరియాన్ని ప్రారంభించారు. దేశంలోనే తొలి ఎల్ఈడీ డోమ్ ప్లానిటోరియంగా దీనిని రూపొందించారు. ఖగోళ విజ్ఞానం, అంతరిక్ష పరిశోధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ కేంద్రం ఉపయోగపడనుంది.

ఇంధన రంగంలో కీలక ప్రాజెక్టులు

కొప్పళ్, గదగ్, బీదర్ ప్రాంతాల్లో పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన విద్యుత్ ప్రసార ప్రాజెక్టులను ప్రారంభించారు. దావణగెరె, చిత్రదుర్గ, బళ్లారి ప్రాంతాల్లో మరిన్ని విద్యుత్ ప్రసార వ్యవస్థల ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. మంగళూరులో నిర్మించిన దేశంలోనే అతిపెద్ద భూగర్భ ఎల్‌పీజీ నిల్వ కేంద్రాన్ని జాతికి అంకితం చేశారు. ఇందులో 80 వేల టన్నుల ఎల్‌పీజీ నిల్వ సామర్థ్యం ఉంది.గెయిల్ ఆధ్వర్యంలో బెంగళూరులో ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్‌కు కూడా శంకుస్థాపన చేశారు. ఈ ప్లాంట్ రోజుకు 300 టన్నుల మున్సిపల్ వ్యర్థాలను ప్రాసెస్ చేసి 12.6 టన్నుల బయోగ్యాస్ ఉత్పత్తి చేసే సామర్థ్యంతో నిర్మించనున్నారు.మొత్తంగా కర్ణాటకలో రవాణా, విద్యుత్, ఇంధనం, పర్యాటకం, విద్యా రంగాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ ప్రాజెక్టులు దోహదపడనున్నాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.

షరతులు పెడితే పెట్టుబడులు వస్తాయా?

మొదటిపేజీ తరువాయి

ఒప్పందాన్ని సమీక్షిస్తామని తెలిపారు.

2024 నుంచి రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులకు రక్షణ కల్పించేలా చట్టం తీసుకొస్తామని చెప్పారు. ఒక ప్రభుత్వం మారినంత మాత్రాన గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల పెట్టుబడిదారులు నష్టపోకుండా చట్టపరమైన భరోసా కల్పించాలన్నది తమ ఉద్దేశమని వివరించారు. ఈ మేరకు ప్రతిపాదనలను కేంద్రానికి పంపి పార్లమెంట్‌లో చట్టం ఆమోదం పొందేలా ప్రయత్నిస్తామని పేర్కొన్నారు.పెట్టుబడుల ఆకర్షణతో పాటు సీఐఐ సదస్సులో 40 అంశాలపై చర్చలు నిర్వహించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాలు వాస్తవ రూపం దాల్చుతున్నాయా లేదా అనే అంశంపై ప్రతి ఏటా ఆడిట్ నివేదిక విడుదల చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎంఓయూల అమలుపై ప్రభుత్వం దృష్టి


రాష్ట్రంలో రియల్‌టైమ్ గవర్నెన్స్ విధానాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని చంద్రబాబు చెప్పారు. గతంలో మాదిరిగా కేవలం కాగితాలకే పరిమితమయ్యే పెట్టుబడుల ఒప్పందాలు కాకుండా, ప్రాజెక్టులను కార్యరూపంలోకి తీసుకురావడంపై దృష్టి సారించామని తెలిపారు. తమ ప్రభుత్వ హయాంలో కుదిరిన ఎంఓయూల్లో 76 శాతం అమలయ్యాయని పేర్కొన్నారు. పరిశ్రమలకు అందించే సబ్సిడీలు, ప్రోత్సాహకాలను అర్హులైన పారిశ్రామికవేత్తల ఎస్క్రో ఖాతాల్లో జమ చేసే విధానాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా పారదర్శకంగా ప్రోత్సాహకాలు అందించడమే లక్ష్యమన్నారు.తిరుపతిలో గ్లోబల్ హబ్ ఏర్పాటుకు పది వేల ఎకరాలు అవసరమవుతుండగా, ప్రస్తుతం ఐదు వేల ఎకరాలను ప్రభుత్వం కేటాయించేందుకు సిద్ధంగా ఉందని వెల్లడించారు. విశాఖపట్నం ప్రాంతంలో అరుదైన భూగర్భ ఖనిజాలు అధికంగా ఉన్నాయని, వాటి ఆధారంగా పారిశ్రామిక అభివృద్ధికి అవకాశాలున్నాయని చెప్పారు. విశాఖలో సినీ పరిశ్రమ అభివృద్ధి అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు.ఉత్తరాంధ్ర జిల్లాల్లో చక్కెర పరిశ్రమలు మూతపడుతున్నాయని, వాటి పునరుద్ధరణకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోందని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా ముఖ్యమంత్రి వ్యంగ్యంగా స్పందించారు. మీడియాకు మసాలా వార్తలే కావాలని వ్యాఖ్యానించారు. మంత్రులు, అధికారులు సమర్థంగా పనిచేస్తేనే ప్రభుత్వం మెరుగైన ఫలితాలు సాధిస్తుందని, మీడియా కూడా బాధ్యతాయుతంగా వార్తలు అందించాలని పేర్కొన్నారు. వ్యవసాయాన్ని తాను మరచిపోలేదని, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసంధానించి రైతులకు అవసరమైన సలహాలు అందిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, పలువురు రాష్ట్ర మంత్రులు, విశాఖ ఎంపీ శ్రీభరత్ తదితరులు పాల్గొన్నారు.

ముంబైలో ఉద్యమించిన ఉద్యమకారులను గుర్తించాలి



హిమాయత్ నగర్,(ప్రజావినికిడి):
తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకు ముంబైలో ఉద్యమించిన తమను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించాలని ముంబై తెలంగాణ జెఏసి కన్వీనర్ సిరిపంగి రవీందర్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల జెఏసి ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ గన్పార్కు అమరవీరుల స్థూపం వద్ద వందలాది మంది ముంబై తెలంగాణ ఉద్యమకారులు నివాళులర్పిం చారు.ఈ సందర్భంగా సిరిపంగి రవీందర్ మాట్లాడుతూ, తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా ఉద్యమకారులు ఉద్యమించారని, ఇప్పుడు వారు ఆర్థిక ఇబ్బందులెదుర్కొంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ మేరకు ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు, 250 గజాల చొప్పున ఇంటి స్థలం,నెలవారీ పింఛన్లు, ఆరోగ్యకార్డు అమలు చేయాలని డిమాండ్ చేశారు.అమర వీరులకు వంద ఎకరాల్లో స్మృతి వనం ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం కెకె కమిటీని కలిసేందుకు బయలుదేరారు. సమావేశంలో టియుజెఎసి రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి,ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కె.పి. వివేకానంద చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి): పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్న హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద ఆదేశాల మేరకు 286,287 డివిజన్లలో 8 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం చింతల్ కార్యాలయంలో జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు కుంట సిద్దిరాములు, గందము సుధాకర్ గౌడ్,సంపత్ గౌడ్,నరేందర్ రెడ్డి,అరుణ్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ,చంద్రశేఖర్ రెడ్డి,కాలేగణేష్, ఎల్లగౌడ్ బలరాం,డిజే రమేష్ రాజు యాదవ్ పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే చొరవతో పేదలకు వైద్య సహాయం అందుతుండటం సంతోషంగా ఉందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు.

పాఠశాల భూ పరిరక్షణకు జేఏసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

పాఠశాల స్థలాన్ని ప్రభుత్వం నోటిపై చేయాలి:జేఏసీ డిమాండ్



కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి): ప్రగతి నగర్ జడ్పీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల భూ పరిరక్షణ కోసం జెడ్పిహెచ్ఎస్– ప్రగతి నగర్ జేఏసి ఆధ్వర్యంలో నవంబర్ 13న మధ్యాహ్నం 3 గంటలకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, జేఏసీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ ఆల్విన్ చౌరస్తా మీదుగా వాసవి లేఅవుట్ వరకు సాగింది. ఈ సందర్భంగా పాఠశాల స్థలాన్ని(1.06 ఎకరాలు) కాపాడాలని, పాఠశాల భూమిని ప్రభుత్వం అధికారికంగా నోటిపై చేయాలని, పాఠశాల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించాలని నినాదాలు చేశారు.పాఠశాల స్థలంపై వస్తున్న ఆక్రమణ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించి, ప్రభుత్వ పాఠశాల భూమిని పూర్తి స్థాయిలో పరిరక్షించాలని జేఏసీ డిమాండ్ చేసింది.ఈ ర్యాలీకి సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ పార్టీ మాజీ జనరల్ సెక్రటరీ భూపతిరెడ్డి మాట్లాడుతూ, పాఠశాల స్థలాన్ని కాపాడేందుకు తాము బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు.అయితే,కార్యక్రమం చివరలో డీఈఓ వ్యవహరించిన తీరుపై విద్యార్థులు, తల్లిదండ్రులు, జేఏసీ నాయకులు తీవ్ర అసంతృప్తి, మనస్తాపం వ్యక్తం చేశారు.పాఠశాల స్థలాన్ని పరిరక్షించాల్సిన విద్యాశాఖ అధికారులు తగిన శ్రద్ధ చూపకపోవడం విచారకరమని జేఏసీ నాయకులు పేర్కొన్నారు.పాఠశాల స్థలాన్ని ప్రభుత్వం అధికారికంగా నోటిపై చేసి, పూర్తి స్థాయిలో పరిరక్షించే వరకు తమ పోరాటం ఆగదని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలోపిహెచ్ఎస్–ప్రగతి నగర్ నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపి. వివేకానంద్



కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి సర్కిల్ పరిధిలోని కొంపల్లిలో శ్రీశ్రీశ్రీ హరహరసుత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీశంభీపూర్ రాజు, బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి వివేకానంద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని హిల్ కౌంటీలో కోలన్ నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పాత భవనానికి కొత్త అనుమతులు..

మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ ఏసీపి బాల శ్రీనివాస్ మాయాజాలం..


మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్‌లో అంతా అవినీతి దందానా.?

గతంలో తిరస్కరించిన దరఖాస్తుకు ఇప్పుడు గ్రీన్‌సిగ్నల్ వెనుక లంచాలే కారణమా.?

రెండు అంతస్తుల అక్రమ నిర్మాణం.. ఆపై అనుమతుల పర్వం..

మధ్యవర్తుల పైరవీలతో నిబంధనలు పక్కదారి పట్టాయా.?





OFFICE OF THE MALKAJGIRI MUNICIPAL CORPORATION
BuildNow
SHORTFALL LETTER

To,

Sri ARRAVELLI MAHENDER GOUD	Notice No: 046811/MMC/01178/IABP/CS/2026
S/o SRI.A. SIDDAIAH	Date: 02/04/2026
H.NO. 9-57, VENKATESWARA NAGAR, MALKAJGIRI, MEDCHAL MALKAJGIRI DIST. TELANGANA-500 047. TELANGANA	

Dear Sir/Madam,

Sub: Malkajgiri Municipal Corporation - Proposed Construction of **Individual Residential Building** consisting of **Stilt for Parking + 2 Upper Floor** , to an extent of **198.57 Sq mt.** situated at Plot No: **HOUSE NO.10-236AND1, OLD NOS. 27-153AND4 AND 8-72AND66 ON PLOT NO. 4,** , locality: **VENKATESHARA NAGAR** , Survey No: **707** , Village **Malkajgiri** , **Malkajgiri Circle 5** , **Malkajgiri Zone** , **Malkajgiri Mandal** , **Medchal - Malkajgiri District** Shortfall Letter for misrepresentation of facts while obtaining the Building Permission under Registration/ Instant Approval - Issued - Reg

Ref: 1. Provisional Building permission issued under Instant Registration / Instant approval vide no : **046811/MMC/01178/IABP/CS/2026** dated: **17/03/2026** through the BuildNow application.
2. G.O.Ms.No. 168 MA&UD;, Dt.07-04-2012.
3. G.O.Ms.No.7 MA&UD;, Dt.05-01-2016.
4. G.O.Ms.No. 200 GHMC, Dt.16-11-2020.
5. TGbPASS Act (Act 12 of 2020),Dt. 19-11-2020.
6. MA & UD Memo. No. 8782/plg.111/2022. Dated 26.07.2022

The Provisional permission obtained for construction of individual Residential Building vide reference 1st cited, has been examined in detail by the Post Verification team as per the rules and regulations in force. It is noticed that it has been obtained by suppressing the material facts and by misrepresentation of documents facts as stated below:

Shortfall Remarks: Line Department Triggering Checklist

1. Inspected the site and verified the document it is observed that the applicant has not submitted link document & submitted mortgage deed and also re-verify undertaking. Hence, the submitted proposals may be suggested for shortfall.

మల్కాజిగిరి,(ప్రజావినికిడి): నిబంధనలు పాటించని సామాన్యుడి నిర్మాణంపై ఉక్కుపాదం మోపే టౌన్ ప్లానింగ్ అధికారులు పలుకుబడి, పైరవీలు ఉన్నవారి విషయంలో మాత్రం నిబంధనలకు కొత్త భాష్యం చెబుతున్నారా.? మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో తాజాగా వెలుగుచూసిన ఓ భవన నిర్మాణ అనుమతుల వ్యవహారం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికే నిర్మాణం కొనసాగుతున్న పాత భవనానికి స్టిల్ట్ ప్లస్ రెండు అంతస్తుల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశారన్న ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. సెట్ బ్యాక్ లు, నిర్మాణ నిబంధనల ఉల్లంఘనలపై గతంలో అభ్యంతరాలు వ్యక్తం చేసిన అధికారులే ఇప్పుడు అనుమతులు ఎలా జారీ చేశారన్నది ప్రశ్నార్థకంగా మారింది.

గతంలో నో.. ఇప్పుడు ఎలా ఓకే.?

ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్ కాలనీలో ఇంటి నంబర్ 10-236/1 భవన నిర్మాణ అనుమతుల వ్యవహారం వివాదాస్పదంగా మారింది.సరైన పత్రాలు లేవని, నిబంధనలకు అనుగుణంగా సెట్ బ్యాక్ లు లేవని గతంలో ఏసీపీ బాలశ్రీనివాస్, సెక్షన్ ఆఫీసర్ షార్ట్‌ఫాల్ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. అప్పట్లో అనుమతులను నిరాకరించిన అధికారులు.అదే స్థలానికి సంబంధించి ఇప్పుడు స్టిల్ట్ ప్లస్ అంతస్తులకు అనుమతులు మంజూరు చేయడం వెనుక కారణాలేమిటని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు.
మరోవైపు, ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్మాణదారుడు ఇప్పటికే మూడు అంతస్తుల వరకు నిర్మాణం చేపట్టినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో నిబంధనలకు విరుద్ధమని గుర్తించిన నిర్మాణానికి ఇప్పుడు అనుమతులు రావడం వెనుక అంతర్యమేమిటన్న చర్చ నడుస్తోంది. భారీగా లంచాలు తీసుకొని రెండు అంతస్తుల వరకు నిర్మాణం పూర్తి చేసుకున్న భవనానికి అనుమతులు ఇచ్చారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మధ్యవర్తుల మాయాజాలమా.? అధికారుల దాహమా.?

సాధారణ ప్రజలు ఇంటి నిర్మాణానికి అనుమతులు కోరితే పదుల సంఖ్యలో అభ్యంతరాలు లేవనెత్తుతూ కార్యాలయాల చుట్టూ తిప్పుకునే అధికారులు..ఈ భవనం విషయంలో మాత్రం అంత వేగంగా ఫైలు ఎలా క్లియర్ చేశారన్న ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.మధ్యవర్తుల పైరవీలు,ఆర్థిక వ్యవహారాల వల్లే అనుమతుల ప్రక్రియ వేగవంతమైందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దరఖాస్తులోని వివరాలకే పరిమితమై లంచాలు తీసుకొని క్షేత్రస్థాయి వాస్తవాలను విస్మరించారా.? లేక నిబంధనలను పక్కనపెట్టి మరీ అనుమతులు ఎలా ఇచ్చారు అన్నది తేలాల్సి ఉంది.

ఓపెన్ ప్లాట్ అంటూ తప్పించుకునే ప్రయత్నమా.?

ఈ వ్యవహారంపై టౌన్ ప్లానింగ్ ఏసీపీ బాలశ్రీనివాస్ తప్పుడు సమాచారం ఇచ్చారని అయితే, వాస్తవంగా అక్కడ ఇప్పటికే నిర్మాణాలు కొనసాగుతున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నిబంధనలు తుంగలో తొక్కారన్న విమర్శలు ఉన్నాయి.రిజెక్ట్ చేసిన తర్వాత కేవలం దరఖాస్తులోని వివరాల ఆధారంగా అనుమతులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని స్థానికులు నిలదీస్తున్నారు.



ఉన్నతాధికారులు స్పందించేది ఎప్పుడు.?

గతంలో తిరస్కరించిన దరఖాస్తుకు ఇప్పుడు అనుమతులు మంజూరు కావడం,నిర్మాణ స్థితిపై స్పష్టత లేకపోవడం వంటి అంశాలపై జీహెచ్ఎంసీ మల్కాజ్గిరి జోన్ జోనల్ కమిషనర్.ఎం ఎం సి కమిషనర్, జోనల్ సిపి. సిసిపి సమగ్ర విచారణ చేపట్టాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. అసలు స్థలంలో ఉన్న నిర్మాణం ఏమిటి.? దరఖాస్తు సమయంలో అధికారులు క్షేత్రస్థాయి తనిఖీ చేశారా.? సెట్బ్యాక్‌లు, భవన నిర్మాణ నిబంధనలు పాటించారా.? అనుమతుల ఫైల్లో ఏయే పత్రాలు సమర్పించారు.? గతంలో తిరస్కరించిన దరఖాస్తుకు ఇప్పుడు అనుమతులు ఎలా వచ్చాయి.? అనే అంశాలను జోనల్ కమిషనర్ బహిర్గతం చేయాలని కోరుతున్నారు.
నిబంధనలు సామాన్యులకేనా.? పలుకుబడి ఉన్నవారికి, లంచాలు ఇచ్చే వారికి ప్రత్యేక మినహాయింపులా.? అన్న ప్రశ్నకు ఎంఎంసీ ఉన్నతాధికారులే సమాధానం చెప్పాల్సి ఉంది. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

బాల్యవివాహాలుపోక్సో చట్టం..సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం..

కమ్మదనం గురుకుల పాఠశాలలో షాద్‌నగర్ పోలీసుల అవగాహన కార్యక్రమం..పాల్గొన్న సీఐ సీతారాం..







షాద్‌నగర్,(ప్రజావినికిడి):నవంబర్13,
బాల్యవివాహాల నిర్మూలన,బాలలపై లైంగిక వేధింపుల నివారణ,సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ సీతారాం సూచించారు.ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు,షాద్ నగర్ డీసీపీ, ఏసీపీ మార్గదర్శకత్వంలో ఫరూఖ్‌నగర్ మండలం కమ్మదనంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులకు చట్టాలపై సూచనలు చేసిన సిఐ సీతారాం
ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ఎస్‌హెచ్ఓ బాల్యవివాహాల నిరోధక చట్టంపై అవగాహన కల్పించారు. బాలికలకు18సంవత్సరాలు,బాలురకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేయాలని,అంతకంటే తక్కువ వయస్సులో వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని వివరించారు. ఎక్కడైనా బాల్యవివాహాలుజరుగుతున్నట్లు తెలిసినా,అలాంటి ప్రయత్నాలు జరిగినా వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.
పోక్సో చట్టంపై అవగాహనపిల్లలపై జరిగే లైంగిక వేధింపులు,దాడులు,దోపిడీల నుంచి రక్షణ కల్పించే పోక్సో చట్టంలోని నిబంధనలను వివరించారు.
గుడ్ టచ్,బ్యాడ్ టచ్ మధ్య తేడాలను తెలియజేస్తూ, ఎవరైనా అసభ్యంగాప్రవర్తించినా,వేధింపులకు గురిచేసినాభయపడకుండా తల్లిదండ్రులు,
ఉపాధ్యాయులు లేదా పోలీసులకు(1930)కు ఫిర్యాదు చేయాలని సూచించారు.సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి.సోషల్ మీడియా వినియోగంలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.
నకిలీ సోషల్ మీడియా,ఖాతాలు,సైబర్ వేధింపులు, ఆన్‌లైన్ మోసాలు,ఓటీపీలు,పాస్‌వర్డ్‌ల భద్రత,వ్యక్తిగత ఫొటోలు,సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవడం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు.డిజిటల్ వేదికలను బాధ్యతాయుతంగా వినియోగించాలని,సైబర్ నేరాలకు గురైతే వెంటనే (112)సమాచారం చేరవేయాలి లేదాపోలీసులనుఆశ్రయించాలని సూచించారు.
విద్యార్థులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండటంతో పాటు వ్యక్తిగత భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని,ఇతరులను గౌరవించాలని,
ఎలాంటి సమస్య ఎదురైనా పోలీసులను సంప్రదించేందుకు వెనుకాడకూడదని ఎస్‌హెచ్ఓ సూచించారు.చట్టాలపై అవగాహన కల్పించి విద్యార్థులనుచైతన్యవంతులుగాతీర్చిదిద్దడం,
బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగేలా ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

నిజాంపేట్‌లో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్: (ప్రజావినికిడి):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్‌లో అయ్యప్ప ఆలయ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వామి భక్తులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న పాదయాత్రలో రోడ్డు ప్రమాదం..
సమగ్ర విచారణ జరపాలి

మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం డిమాండ్..



హైదరాబాద్,(ప్రజావినికిడి):నవంబర్ 13, తీన్మార్ మల్లన్న చేపట్టిన పాదయాత్రలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ జరిపి నిజానిజాలను వెలుగులోకి తీసుకురావాలని మున్నూరు కాపు సంఘం తెలంగాణ (MKST) రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం డిమాండ్ చేశారు. తురుమలగిరి–మోత్కూరు మధ్య అనాజీపురం సమీపంలో తీన్మార్ మల్లన్న పాదయాత్ర వాహనానికి జరిగిన ప్రమాదంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని ఆయన కోరారు. బహుజన వర్గాల రాజ్యాధికారం దిశగా బీసీలను చైతన్యపరుస్తూ పాదయాత్ర నిర్వహిస్తున్న సమయంలో ఈ ఘటన జరగడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు|ప్రమాదమా.. కుట్రనా అనే విషయాన్ని సమగ్ర విచారణ ద్వారా తేల్చాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పుట్టం పురుషోత్తం కోరారు.తీన్మార్ మల్లన్నకు తగిన భద్రత కల్పించడంతో పాటు ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ప్రజా కార్యక్రమాలను స్వేచ్ఛగా నిర్వహించుకునే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని ఆయన పేర్కొన్నారు.

ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి ప్రధానోపాధ్యాయులు ఆనందరావు





వాజేడు,నవంబర్ 14,(ప్రజావినికిడి):
విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వాజేడు నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు, అన్నారు. నవంబర్ 14 బాలల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం రోజు పాఠశాలలో విద్యార్థుల చేత స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులుగా మారి తమకు నచ్చిన పాఠ్యాంశాల్ని బోధించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో భారత దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు పూలమాలవేసి సభా కార్యక్రమాన్ని ప్రారంభించారు విద్యార్థులు బోధనలో తమ అనుభవాలను మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులతో పంచుకున్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన ప్రధానోపాధ్యాయులు నెహ్రూ యొక్క జీవితం గురించి ఆయనకు పిల్లలంటే ఎందుకు ఇష్టమో వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉపాధ్యాయుల ను ఆదర్శంగా తీసుకొని తమకు నచ్చిన రంగాలలో స్థిరపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్వరూప్ సింగ్ , మల్లయ్య,ఆనంద్, శ్రీకాంత్, కుమార్ బాబు, ప్రభాకర్, శ్రీరంగ, రాజ్యలక్ష్మి, వశ్య, ఉపాధ్యాయులుగా బోధించిన విద్యార్థులు పాల్గొన్నారు

ఆదివాసి చట్టాలు అమలుకు, న్యాయశాస్త్ర విద్య అవసరం

గోండ్వానా న్యాయ కళాశాల ఏర్పాటుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి..


జిఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి దొర



వాజేడు,నవంబర్ 14,(ప్రజావినికిడి):
వెంకటాపురం మండలం కొమరం భీం కాలనీలో శుక్రవారం గోండ్వానా సంక్షేమ పరిషత్ సంఘం సమావేశంలో తాటి రాజేష్ అధ్యక్షతన,
గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి దొర పాల్గొని మాట్లాడుతూ,
5వ షెడ్యూల్ భూభాగంలో న్యాయ విద్యతోనే ఆదివాసి చట్టాలు అమలు అవుతాయని భద్రాచలం కేంద్రంగా గోండ్వానా న్యాయ కళాశాల ఏర్పాటు కు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్వతంత్రానికి పూర్వం స్వతంత్ర అనంతరం ఆదివాసీలు చట్టాలు కోర్టులు తెలియక పోవడం కారణంగా చరిత్రత్మక మైన అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు.శతాబ్దాలుగా ఆదివాసులు సొంత భూమిపై అడవి పై నీటి హక్కులు అడుగుతూ పోరాటాలు చేస్తున్నారని,పోరాటాల ఫలితంగా కొన్ని చట్టాలు వచ్చినప్పటికీ వాటిని అమలు చేయమని అడిగే అవగాహన లేక గుడాలకే పరిమితం అవుతున్నారని ఆయన అన్నారు.తమ భూములు వలస గిరిజనేతరులు కబ్జా చేస్తే న్యాయం కోసం న్యాయస్థానాలను ఆశ్రయించే జ్ఞానం లేక,అరకొర విద్య ఉన్నప్పటికీ హక్కులు చట్టాలను అమలు చేయమని పాలకులను అడగలేని దుస్థితిలో ఆదివాసీ ప్రజానీకం ఉందని అన్నారు.కోనేరు రంగారావు కమిషన్ రిపోర్ట్ ప్రకారం 8 లక్షల ఎకరాల ఆదివాసీల భూమి అన్యక్రాంతం అయిందని, ఆ భూములను వెనక్కి తెచ్చుకునే అవగాహన తెలివి లేక, ఎన్నో ఎకరాల భూములను గిరిజనేతరుల పరం చేస్తున్నారని ఆయన తెలిపారు. రాజ్యాంగంలో 5వ షెడ్యూల్ ఆదివాసులకు రక్షణగా ఎన్నో చట్టాలు కల్పించినప్పటికీ,వాటిని అమలు చేసే పరిస్థితి లేదని అవేదన వ్యక్తం చేశారు.ఆదివాసి ఉపప్రణాళిక పేరుతో వేల కోట్ల రూపాయలు ఆదివాసీల అభివృద్ధి కోసం కేటాయించినప్పటికీ అవి ఏజెన్సీ గ్రామాలకు చేరడం లేదని,ఆ నిధులు ఏ తప్పుడు మార్గంలో వెళ్తున్నాయో ప్రశ్నించే పరిస్థితి అవగాహన లేదన్నారు.ఆదివాసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి అంటే వాళ్లకు ప్రశ్నించే తత్వం రావాలి అంటే,భద్రాచలం కేంద్రంగా గోండ్వానా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు.న్యాయ కళాశాల ఏర్పాటు కోసం,ఆదివాసి యువత ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.న్యాయ కళాశాల ఏర్పాటుకు,ప్రత్యేక కమిషన్ వేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో తాటి లక్ష్మయ్య, భీమయ్య, మహేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్ నగర్,(ప్రజావినికిడి): నియోజకవర్గంలోని ఫరూఖ్‌నగర్ మండలం చించోడ్ గ్రామ పంచాయతీ పరిధిలో గల గౌరికుంట తండాలో గిరిజన మహిళ అరుణ రాజు నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే,ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారురాలికి శుభాకాంక్షలు తెలియజేసి,నూతన గృహంలోకి అడుగుపెట్టిన కుటుంబానికి శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం షాద్‌నగర్ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు.రెండవ విడతలో మరో 1500 ఇండ్లను మంజూరు చేసిందని అన్నారు. చించోడ్ గ్రామంలో 47 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా,గౌరికుంట తండాకు మూడు ఇళ్లను కేటాయించినట్లు వెల్లడించారు.అర్హులైన పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.గిరిజనుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని,వారి అభ్యున్నతికి అండగా నిలుస్తుందని అన్నారు. ఎస్సీ,ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు.
గతంలో ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు,ముఖ్యంగా గిరిజనులకు అసైన్డ్ భూములు పంపిణీ చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపిందని అన్నారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.కార్యక్రమంలో చించోడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



సాహెబ్ నగర్‌లో విద్యాభివృద్ధికి రూ.85 లక్షలతో నూతన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి శంకుస్థాపన..




ఎల్బీనగర్,(ప్రజావినికిడి):
బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్‌లో త్రినేత్ర ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలో సుమారు రూ.85 లక్షల నిధులతో నూతన అంగన్వాడీ భవనం అదేవిదంగా ప్రాథమిక పాఠశాలకు అదనపు గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాల్గొని నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డిమాట్లాడుతూ, విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. చిన్నారులకు అంగన్వాడీ స్థాయి నుంచే మెరుగైన వసతులు కల్పించడంతో పాటు,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అదనపు తరగతి గదులను నిర్మించడం ద్వారా విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,మనోజ్,సతీష్ చౌదరి,మహేష్,శ్రీకాంత్ రెడ్డి,సంతోష్ రావు,నరేష్, రాజు యాదవ్,స్కూల్ ప్రిన్సిపాల్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన చేయూత పింఛన్ల మంజూరు

ప్రొసీడింగ్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే శంకర్





షాద్‌నగర్,(ప్రజావినికిడి):
పట్టణంలోని ఫరూఖ్‌నగర్ షాదీఖానాలో షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ అధ్యక్షతన నూతన చేయూత పింఛన్ల మంజూరు ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ కే.శంకరయ్య మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులకు సంబంధించి నూతనంగా పింఛన్లు మంజూరైన అర్హులైన లబ్ధిదారులకు మంజూరు ప్రొసీడింగ్స్ అందజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, వితంతువులు,ఒంటరి మహిళలు, దివ్యాంగులు, వృద్ధులు తదితర అర్హులైన వారికి పింఛన్లు ఎంతో ఆసరాగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న చేయూత పింఛన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్,మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ ఖాన్,వివిధ వార్డుల కౌన్సిలర్ లు,మున్సిపల్ అధికారులు, సంబంధిత వార్డుల నాయకులు, చేయూత పెన్షన్ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులతోనే అభివృద్ధి సాధ్యం

: బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):
అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలో భాగంగా 129- సూరారం డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ లో దాదాపు 68.00 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న నాలుగు సీసీ రోడ్లు,35.50 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న పార్క్ అభివృద్ధి పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి విషయంలో గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా మరింత అభివృద్ధి పరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అజయ్ కుమార్ కుంచాల,చైర్మన్ అశోక్, సలహాదారులు వేణు గోపాల్, ప్రధాన కార్యదర్శి సిద్ధప్ప, కోశాధికారి పాశం సంపత్ రెడ్డి, ఉపాధ్యక్షులు తాటి విక్రమ్, సంపంగి సతీష్, మెంబెర్స్ నవీన్, వెంకట్,మోబిన్, అవినాష్,శ్రవణ్, గణపతి, ప్రశాంత్,వెంకట్ రావు,మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్,ప్రధాన కార్యదర్శి సిద్ధిక్, సీనియర్ నాయకులు కొండకళ్ళ శ్రీనివాస్ రెడ్డి, దొడ్ల శ్రీను,కోల శ్రీకాంత్ ముదిరాజ్, నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌లో నాలుగు గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం

షాద్‌నగర్ టౌన్ విద్యుత్ శాఖ ఏఈ జి.వినోద్ వెల్లడి



షాద్‌నగర్.(ప్రజావినికిడి):
పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుంది.ఈ మేరకు షాద్‌నగర్ టౌన్ విద్యుత్ శాఖ ఏఈ జి. వినోద్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల14వ తేదీ శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు 11 కేవీ షాద్‌నగర్ టౌన్ ఫీడర్ పరిధిలో మరమ్మతు పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. దీంతో షాద్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని మెయిన్ రోడ్,ఎంబీఎన్ఆర్ రోడ్,ఆశా కాలనీ,పోలీస్ స్టేషన్ ప్రాంతం, గాంధీనగర్ కాలనీ,లక్ష్మీనరసింహ కాలనీ, ఇందిరానగర్ కాలనీలలో మధ్యమధ్యలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు.విద్యుత్ మరమ్మతు పనులకు సహకరించి,వినియోగదారులు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఏఈ జి.వినోద్ విజ్ఞప్తి చేశారు.

కొందుర్గు బస్టాండ్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం



షాద్ నగర్,(ప్రజావినికిడి):
షాద్ నగర్ నియోజకవర్గంలోని కొందుర్గు మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.కొందుర్గు నుంచి జకారం గ్రామానికి స్కూటీపై వెళ్తున్న భార్యాభర్తలను వేగంగా వచ్చిన కంటైనర్ ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో జకారం గ్రామానికి చెందిన సుగుణమ్మ తీవ్రంగా గాయపడి సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయింది.ఈ ప్రమాదంలో ఆమె భర్తకు సైతం గాయాలైనట్లు సమాచారం.ఒక్కసారిగా జరిగిన ఈ ఘటనతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. కుటుంబ సభ్యులకు తీరని విషాదాన్ని మిగిల్చిన ఈ ఘటనతో జకారం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

పీఐబీ మరియు సీబీసీల విలీనాన్ని అధికారికంగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం

హైదరాబాద్ నవంబర్ 13:(ప్రజావినికిడి):
కేంద్ర ప్రభుత్వం తన ప్రచార, సమాచార వ్యవస్థలో కీలకమైన మార్పులకు శ్రీకారం చుట్టింది. సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రధాన కార్యాలయ స్థాయిలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో విభాగాలను విలీనం చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఇకపై ఈ రెండు ప్రముఖ విభాగాలు కలిసి ఒకే వ్యవస్థగా పనిచేయనున్నాయి. ఈ ఏకీకృత విభాగాన్ని 'పీఐబీ' అనే పేరుతోనే కొనసాగించనున్నట్లు సమాచార, ప్రసార శాఖ స్పష్టం చేసింది.పాలనాపరమైన సంస్కరణలు చేపట్టడంతో పాటు, ప్రభుత్వ సమాచార వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ప్రభుత్వ విధానాలు, పథకాల ప్రచారాలను పర్యవేక్షించే విభాగం, మీడియాకు సమాచారం అందించే విభాగం రెండూ ఏకతాటిపైకి రావడం వల్ల సమన్వయం పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఉమ్మడి విభాగానికి న్యూఢిల్లీలోని పీఐబీ డైరెక్టర్ జనరల్ (కోఆర్డినేషన్) అధిపతిగా వ్యవహరిస్తారు. ఆయన కమ్యూనికేషన్ బోర్డు ఛైర్మన్‌కు రిపోర్ట్ చేస్తారని అధికారులు తెలిపారు. కేవలం కేంద్ర స్థాయిలో మాత్రమే కాకుండా, రాష్ట్ర మరియు ప్రాంతీయ బ్రాంచ్ స్థాయి కార్యాలయాల్లోనూ ఇదే విధమైన విలీన ప్రక్రియను త్వరలోనే అమలు చేయనున్నారు.
ఈ వ్యూహాత్మక విలీనం ద్వారా ఒకే విధమైన పనులను రెండు విభాగాలు వేర్వేరుగా చేపట్టే విధానానికి తెరపడుతుందని భావిస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వ నిధులు, మానవ వనరులు మరింత మెరుగ్గా సద్వినియోగం అవుతాయి. కేంద్ర ప్రభుత్వ విధానాలు, సంక్షేమ పథకాలు, జాతీయ స్థాయి కార్యక్రమాల వివరాలను ప్రజలకు మరింత వేగంగా, స్పష్టంగా చేరవేయడానికి ఇది ఎంతగానో ఉపకరిస్తుంది. సీబీసీకి ఉన్న విస్తృతమైన వాణిజ్య ప్రకటనలు, ప్రచార మౌలిక వసతులతో పాటు, పీఐబీకి ఉన్న రోజువారీ వార్తా సమాచార పంపిణీ నెట్‌వర్క్‌ను అనుసంధానించడం ద్వారా పటిష్టమైన సమాచార వ్యవస్థను నిర్మించాలనేది కేంద్ర ప్రభుత్వ ఆలోచన.గతంలో ఉన్న డీఏవీపీ ఫీల్డ్ పబ్లిసిటీ డైరెక్టరేట్ , సాంగ్ అండ్ డ్రామా డివిజన్)లను కలిపి 2017 డిసెంబర్ 8న సీబీసీగా ఏర్పాటు చేశారు. కేంద్ర మంత్రిత్వ శాఖలు, పబ్లిక్ సెక్టార్ సంస్థల తరఫున ప్రింట్, డిజిటల్, ఎలక్ట్రానిక్ మాధ్యమాల్లో ప్రచార కార్యక్రమాలను ఇది చేపడుతోంది. మరోవైపు పీఐబీ మొదటి ప్రపంచ యుద్ధం కాలం నాటి సుదీర్ఘ చరిత్ర కలిగిన సంస్థ. వందేళ్లకు పైగా చరిత్ర ఉన్న పీఐబీ, ప్రభుత్వ విధానాలు, నిర్ణయాలను ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు చేరవేయడంలో ఎంతో కీలకంగా వ్యవహరిస్తోంది. ప్రభుత్వం, మీడియా మధ్య వారధిగా ఉంటూ, ప్రజల స్పందనను ప్రభుత్వానికి తెలియజేసే కీలక బాధ్యతలను పీఐబీ నిర్వహిస్తోంది.

హైదరాబాద్ సీపీగా బాధ్యతలు స్వీకరించిన మహేశ్ భగవత్

హైదరాబాద్ నవంబర్ 13:(ప్రజావినికిడి):



హైదరాబాద్ నగర నూతన పోలీస్ కమిషనర్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి మహేశ్ భగవత్ బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ కమిషనరేట్ లోని తన ఛాంబర్ లో సంబంధిత ఫైళ్లపై సంతకాలు చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.
బాధ్యతల స్వీకరణ అనంతరం నూతన సీపీ మహేశ్ భగవత్ మీడియాతో మాట్లాడుతూ తమ ప్రాధాన్యతలను స్పష్టం చేశారు. "హైదరాబాద్‌లో శాంతి భద్రతలు, మహిళా భద్రత, ట్రాఫిక్ వంటివి కీలక అంశాలు. ప్రతి ఏటా 1.80 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారు. అందుకే ఈ అంశాలకు మేము ప్రాధాన్యమిస్తాం. మరోవైపు భూమి విలువ పెరగడం వల్ల భూ తగాదాల్లో దాడులు జరుగుతున్నాయి. వీటిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.నగరంలో పదేపదే నేరాలకు పాల్పడే అలవాటున్న నేరగాళ్లపై అవసరమైతే పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని ఆయన హెచ్చరించారు. హైదరాబాద్‌లో సైబర్ నేరాల కట్టడి, డయల్ 100, 112 ఎమర్జెన్సీ సేవల బలోపేతం, విజిబుల్ పోలీసింగ్, కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలను మరింత సమర్థంగా ముందుకు తీసుకెళతామని చెప్పారు

నాచారం సర్కిల్‌లో అక్రమ నిర్మాణాల జోరు..

ఏసీపీ,సెక్షన్ ఆఫీసర్, చైన్‌మెన్‌ల తీరుపై అనుమానాలు..

నిబంధనలు బేఖాతరు, నోటీసులు లేవు, కూల్చివేతలు అంతకన్నా లేవు..
మల్లాపూర్ లో అధికారుల అండతోనే నిర్మాణాలు సాగుతున్నాయా.?
డిప్యూటీ కమిషనర్‌కు తెలిసినా చర్యలు శూన్యం.. పట్టించుకోని జోనల్ కమిషనర్..





హైదరాబాద్ (ప్రజావినికిడి):
గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాల్సిన జీహెచ్ఎంసీ పట్టణ ప్రణాళిక అధికారులు తమ విధులను విస్మరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాప్రా, నాచారం సర్కిల్ పరిధిలో భవన నిర్మాణ నిబంధనలకు పూర్తి విరుద్ధంగా నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ నిర్మాణాలను గుర్తించి నోటీసులు జారీ చేయాల్సిన అధికారులు మౌనం వహించడం వెనుక అంతర్గత వ్యవహారాలు, సెటిల్మెంట్లు ఉన్నాయనే అనుమానాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి.
ముఖ్యంగా నాచారం సర్కిల్ పరిధిలో మల్లాపూర్, రాఘవేంద్ర నగర్ ఏసీపీ, సెక్షన్ ఆఫీసర్, చైన్‌మెన్‌ల పర్యవేక్షణలోనే అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భవన నిర్మాణ అనుమతులకు విరుద్ధంగా అక్రమ అంతస్తులు, భవనాల చుట్టూ వదలాల్సిన ఖాళీ స్థలం వంటి నిబంధనలను బేఖాతరు చేస్తూ నిర్మాణాలు చేపడుతున్నా క్షేత్రస్థాయిలో చర్యలు కనిపించడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు అందుతున్నా అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

పక్కింటి నంబర్‌తో అక్రమ నిర్మాణాలా.?

నాచారం సర్కిల్ పరిధిలోని 5-1-83/3 చిరునామాకు సంబంధించి పక్కింటి నంబర్‌ను ఆధారంగా చేసుకొని భవన నిర్మాణ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. అసలు భవన అనుమతులు ఏ చిరునామాపై జారీ అయ్యాయి.? నిర్మాణం జరుగుతున్న స్థలానికి సంబంధించిన పత్రాలు ఏమిటి.? పక్కింటి ఇంటి నంబర్‌కు, నిర్మాణ స్థలానికి మధ్య ఉన్న సంబంధం ఏమిటి.? అనే అంశాలపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయా.? నిబంధనలను పక్కనపెట్టి అధికారులు సహకరిస్తున్నారా.? అన్నది తేలాల్సి ఉంది.

నోటీసుల ఊసే లేదు. కూల్చివేతల జాడే లేదు

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నోటీసులు జారీ చేయకపోవడం, నిర్మాణాలను నిలిపివేయకపోవడం,అవసరమైన చోట కూల్చివేతలు చేపట్టకపోవడం పలు విమర్శలకు దారితీస్తోంది. డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారుల దృష్టికి వెళ్లినా పరిస్థితిలో మార్పు లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారుల సహకారం లేకుండానే ఇంత బహిరంగంగా నిబంధనల ఉల్లంఘనలు కొనసాగడం సాధ్యమా.? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.
కాప్రా,నాచారం సర్కిళ్లలో అక్రమ నిర్మాణాలపై జోనల్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. 5-1-83/3 నిర్మాణ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, అనుమతులు, భవన నిర్మాణ పత్రాలు, క్షేత్రస్థాయి వాస్తవాలను పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు. బాధ్యులుగా తేలిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అక్రమ నిర్మాణాలను తక్షణమే అడ్డుకోవాలని కోరుతున్నారు.
అక్రమ నిర్మాణాలకు అండ ఎవరిది.? అధికారుల పాత్రపై ఉన్నతాధికారులు విచారణ విజిలెన్స్,ఏసిబి జరిపి నిజానిజాలు బయటపెడతారా.? లేక ఫిర్యాదులు కాగితాలకే పరిమితం అవుతాయా.? అన్నది వేచి చూడాలి.

భారత్ సమ్మిట్‌తో ప్రపంచ వేదికపై తెలంగాణకు గుర్తింపు


- అంతర్జాతీయ సదస్సుల ద్వారా పెట్టుబడుల ఆకర్షణ.. ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందాలి



హైదరాబాద్ నవంబర్ 13:(ప్రజావినికిడి):ప్రపంచ దేశాల దృష్టిని తెలంగాణ వైపు ఆకర్షించేందుకు హైదరాబాద్ వేదికగా నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్-2026 రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడానికి కీలక అవకాశంగా నిలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సదస్సుకు సుమారు 70 దేశాల నుంచి వెయ్యి మందికి పైగా ప్రతినిధులు హాజరవుతున్నారు. నవంబర్ 13, 14 తేదీల్లో జరిగే ఈ సమావేశాల్లో ప్రపంచ రాజకీయాలు, ప్రజాస్వామ్యం, ఆర్థిక విధానాలు, యువత భవిష్యత్తు, సాంకేతిక అభివృద్ధి తదితర అంశాలపై చర్చించనున్నారు. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ సామర్థ్యాన్ని పరిచయం చేయడానికి ఈ వేదిక దోహదపడనుంది.రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ అనేక రంగాల్లో అభివృద్ధి సాధిస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్ ఐటీ, ఔషధ, వైద్య, జీవసాంకేతిక రంగాల్లో అంతర్జాతీయ గుర్తింపు పొందింది. అనేక విదేశీ సంస్థలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం, వివిధ దేశాలతో సంబంధాలు బలోపేతం చేసుకోవడం రాష్ట్రానికి ప్రయోజనకరంగా ఉంటుంది. పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమల విస్తరణకు కొత్త అవకాశాలు ఏర్పడవచ్చు.భారత్ సమ్మిట్‌లో ప్రజాస్వామ్య విలువలు, అహింస, సామాజిక న్యాయం, సమానత్వం, సమాఖ్య స్ఫూర్తి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడం విశేషం. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ, ఆర్థిక పరిణామాలు వేగంగా మారుతున్న నేపథ్యంలో ప్రజాస్వామ్య వ్యవస్థల పరిరక్షణపై చర్చలు జరగడం అవసరం. అధికార పక్షంతో పాటు ప్రతిపక్షాలకు కూడా ప్రజాస్వామ్యంలో సమాన ప్రాధాన్యత ఉండాలి. భిన్నాభిప్రాయాలను గౌరవించడం, ప్రజల హక్కులను కాపాడటం, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత పాటించడం వంటి అంశాలు ప్రజాస్వామ్య బలోపేతానికి దోహదపడతాయి.ఈ సదస్సు ద్వారా తెలంగాణ ప్రభుత్వం అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తోంది. ఐటీ, ఫార్మా, బయోటెక్నాలజీ, తయారీ, పునరుత్పాదక ఇంధన రంగాల్లో విదేశీ సంస్థలతో భాగస్వామ్యాలు పెరిగితే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మేలు జరుగుతుంది. కొత్త పరిశ్రమలు ఏర్పాటైతే యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. స్థానిక విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ, నైపుణ్యాభివృద్ధికి అవకాశాలు పెరుగుతాయి. అయితే పెట్టుబడుల ఫలితాలు కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరించాలి.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

బాల్యాన్ని బతికించాలి.





భవిష్యత్తుకు భరోసా కల్పించాలి!

హక్కులు కాగితాలకే పరిమితం కాకూడదు.. ప్రతి చిన్నారికి సమాన అవకాశాలు



నవంబర్ 14 జాతీయ బాలల దినోత్సవం ప్రత్యేక వ్యాసం

ఒక దేశ భవిష్యత్తు ఎలా ఉండబోతోందో తెలుసుకోవాలంటే ఆ దేశంలోని పిల్లల పరిస్థితిని పరిశీలిస్తే చాలు. నేటి బాలలే రేపటి పౌరులు.. నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు, వైద్యులు, ఇంజినీర్లు, పాలకులు. అలాంటి బాలల జీవితాలు ఆనందంగా, ఆరోగ్యంగా, భద్రంగా ఉన్నప్పుడే దేశ భవిష్యత్తు బంగారుమయంగా మారుతుంది. కానీ నేటి సమాజంలో బాల్యం అనేక సవాళ్ల మధ్య నలిగిపోతోంది. ఒకవైపు ఆధునిక సాంకేతికత, అభివృద్ధి, ప్రపంచస్థాయి విద్య గురించి మాట్లాడుకుంటున్నాం. మరోవైపు పేదరికం, బాల కార్మికత్వం, పోషకాహార లోపం, విద్యకు దూరమవుతున్న చిన్నారులు, బాల్య వివాహాలు, వేధింపులు వంటి సమస్యలు ఇంకా వెంటాడుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో నవంబర్ 14న జరుపుకునే జాతీయ బాలల దినోత్సవం బాలల హక్కులు, వారి భవిష్యత్తు పట్ల సమాజం తన బాధ్యతలను మరోసారి గుర్తుచేస్తోంది.

నవంబర్ 13(ప్రజావినికిడి):

భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు పిల్లలంటే అమితమైన ప్రేమ. చిన్నారులతో ఆయనకు ఉన్న అనుబంధం కారణంగా పిల్లలు ఆయనను ప్రేమగా 'చాచా నెహ్రూ' అని పిలిచేవారు. ఆయన జన్మదినమైన నవంబర్ 14ను జాతీయ బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నాం. బాలల పట్ల ప్రేమను చాటుకోవడంతోపాటు వారి హక్కులు, సంక్షేమం, విద్య, ఆరోగ్యం, రక్షణపై సమాజానికి అవగాహన కల్పించడమే ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశం. అయితే ఈ వేడుకలు కేవలం పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు, ప్రసంగాలకే పరిమితం కాకూడదు. ప్రతి చిన్నారికి మెరుగైన జీవితాన్ని అందించేందుకు కార్యాచరణకు నాంది కావాలి.

విద్య అందరికీ హక్కు.. కొందరికే అవకాశం కాకూడదు!

విద్య అనేది ప్రతి చిన్నారి ప్రాథమిక హక్కు. పేద, ధనిక, గ్రామీణ, పట్టణ అనే తేడాలు లేకుండా ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందాలి. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపడాలి. అర్హులైన ఉపాధ్యాయులు, విశాలమైన తరగతి గదులు, గ్రంథాలయాలు, ప్రయోగశాలలు, స్వచ్ఛమైన తాగునీరు, మరుగుదొడ్లు అందుబాటులో ఉండాలి. విద్యార్థుల్లో కేవలం పరీక్షల్లో మార్కులు సాధించాలనే పోటీ మనస్తత్వాన్ని కాకుండా ప్రశ్నించే తత్వం, సృజనాత్మకత, సామాజిక బాధ్యత, మానవీయ విలువలను పెంపొందించాలి.

ప్రస్తుతం విద్యా రంగంలో కార్పొరేట్ సంస్కృతి పెరుగుతోంది. చిన్న వయసులోనే పిల్లలపై చదువుల భారం, ర్యాంకుల ఒత్తిడి, పోటీ పరీక్షల భయం పెడుతున్నాం. బాల్యం అంటే ఆటలు, పాటలు, స్నేహాలు, కొత్త విషయాలు తెలుసుకోవడం. కానీ మార్కుల కోసం పరుగులు పెట్టించే విద్యా విధానంలో పిల్లల సహజమైన ఎదుగుదలకు అవకాశం తగ్గుతోంది. తల్లిదండ్రులు తమ ఆకాంక్షలను పిల్లలపై రుద్దకుండా, వారి ఆసక్తులు, అభిరుచులను గుర్తించి ప్రోత్సహించాలి. విద్య పిల్లలకు భారంగా కాకుండా జీవితాన్ని తీర్చిదిద్దే సాధనంగా మారాలి.

పోషకాహారం.. ఆరోగ్యమే అసలైన సంపద!

బాలల అభివృద్ధిలో విద్య ఎంత ముఖ్యమో ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం. పౌష్టికాహారం అందకపోవడం వల్ల అనేకమంది చిన్నారులు శారీరక, మానసిక ఎదుగుదలలో వెనుకబడుతున్నారు. రక్తహీనత, తక్కువ బరువు, ఎదుగుదల లోపం వంటి సమస్యలను అధిగమించేందుకు గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి. అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలి. పిల్లలకు పౌష్టికాహారంతోపాటు పరిశుభ్రమైన వాతావరణం, క్రమం తప్పని ఆరోగ్య పరీక్షలు, అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలి. ఆరోగ్యవంతమైన బాల్యం ద్వారానే శక్తిమంతమైన సమాజం నిర్మితమవుతుంది.



డిజిటల్ ప్రపంచంలో బాల్యం ఎటు?



సాంకేతికత అభివృద్ధితో పిల్లల చేతుల్లోకి స్మార్ట్‌ఫోన్లు, ఇంటర్నెట్, సామాజిక మాధ్యమాలు చేరాయి. ఇవి విజ్ఞానాన్ని పెంచే అవకాశాలను కల్పిస్తున్నప్పటికీ, అతిగా వినియోగించడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. గంటల తరబడి మొబైల్ ఫోన్లకు అతుక్కుపోవడం, ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసలవడం, అనవసరమైన కంటెంట్‌కు ఆకర్షితులవడం వారి మానసిక, శారీరక ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి. పిల్లలను పూర్తిగా డిజిటల్ ప్రపంచానికి దూరం చేయడం సాధ్యం కాకపోవచ్చు. కానీ దాని వినియోగంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పర్యవేక్షణ కలిగి ఉండాలి. పుస్తక పఠనం, క్రీడలు, కళలు, ప్రకృతితో మమేకమయ్యే అలవాట్లను ప్రోత్సహించాలి.

బాల కార్మికత్వం.. సమాజానికి మాయని మచ్చ!

దేశంలో ఇంకా అనేక ప్రాంతాల్లో చిన్నారులు పాఠశాలలకు వెళ్లాల్సిన వయసులో పనులకు వెళ్తున్నారు. హోటళ్లు, దుకాణాలు, ఇటుక బట్టీలు, వ్యవసాయ క్షేత్రాలు, నిర్మాణ రంగం వంటి అనేక చోట్ల బాల కార్మికులుగా పనిచేస్తున్నారు. పేదరికం, కుటుంబ ఆర్థిక పరిస్థితులు, తల్లిదండ్రుల నిరక్షరాస్యత దీనికి ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. చిన్న చేతుల్లో పుస్తకాలు ఉండాల్సిన సమయంలో పనిముట్లు కనిపించడం బాధాకరం. బాల కార్మికత్వాన్ని నిర్మూలించేందుకు ప్రభుత్వాలు చట్టాలను కఠినంగా అమలు చేయాలి. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలి. బడికి దూరమైన పిల్లలను తిరిగి విద్యా వ్యవస్థలోకి తీసుకురావాలి. ఒక్క చిన్నారి కూడా చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతో ప్రభుత్వ యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజం సమన్వయంతో పనిచేయాలి.

బాలల భద్రత.. అందరి బాధ్యత!

నేటి కాలంలో చిన్నారుల భద్రత అత్యంత కీలకమైన అంశంగా మారింది. బాలలపై లైంగిక వేధింపులు, అక్రమ రవాణా, హింస, ఆన్‌లైన్ మోసాలు, సైబర్ వేధింపులు వంటి ప్రమాదాలు పెరుగుతున్నాయి. ఇంటి నుంచి పాఠశాల వరకు, పాఠశాల నుంచి సమాజం వరకు పిల్లలకు సురక్షితమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వయసుకు తగిన అవగాహన కల్పించాలి. తమకు ఎదురయ్యే ఇబ్బందులను భయపడకుండా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు చెప్పగలిగే నమ్మకాన్ని కల్పించాలి. బాలలపై జరిగే నేరాల విషయంలో రాజీ ధోరణి విడనాడాలి. చట్టాలను కఠినంగా అమలు చేస్తూ బాధిత చిన్నారులకు తక్షణ న్యాయం అందించాలి.

బాలల హక్కుల పరిరక్షణకు సమష్టి కృషి అవసరం

బాలల హక్కుల పరిరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజం అందరూ ఇందులో భాగస్వాములు కావాలి. బాలల హక్కులపై అవగాహన పెంచడంతోపాటు బాలల సమస్యలను గుర్తించి పరిష్కరించే వ్యవస్థలు బలోపేతం కావాలి. ముఖ్యంగా గ్రామీణ, గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లోని చిన్నారులకు విద్య, వైద్యం, పోషకాహారం, రక్షణ సమానంగా అందేలా చర్యలు తీసుకోవాలి. బాలికల విద్యకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలి. బాల్య వివాహాలను అరికట్టి, బాలికలకు సమాన అవకాశాలు కల్పించాలి.

బాల్యం నవ్వులమయం కావాలి!

పిల్లల ముఖాల్లో చిరునవ్వులు కనిపించినప్పుడే సమాజం నిజమైన అభివృద్ధి సాధించినట్లు. వారి కలలకు రెక్కలు తొడగాలి. ప్రశ్నించడానికి, ఆలోచించడానికి, తప్పుల నుంచి నేర్చుకోవడానికి స్వేచ్ఛనివ్వాలి. పిల్లలను ఇతరులతో పోల్చకుండా వారి ప్రత్యేకతను గుర్తించాలి. ప్రతి చిన్నారి ప్రతిభను వెలికితీసే అవకాశాలు కల్పించాలి. పేదరికం కారణంగా ఏ ఒక్కరి కలలు ఆగిపోకూడదు. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా ప్రతి బాలుడికి, ప్రతి బాలికకు సమాన గౌరవం, సమాన హక్కులు, సమాన అవకాశాలు అందాలి.

బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలల్లో వేడుకలు నిర్వహించడం, బహుమతులు అందించడం, బాలల గొప్పతనాన్ని కొనియాడడం మంచి విషయమే. కానీ ఆ ఒక్కరోజు చూపించే ప్రేమ, శ్రద్ధ ఏడాది పొడవునా కొనసాగాలి. బాలల సమస్యలపై చర్చలు జరగాలి. వారి అభిప్రాయాలకు విలువనివ్వాలి. వారి హక్కులకు భంగం కలిగినప్పుడు సమాజం మౌనంగా ఉండకూడదు. పిల్లల కోసం ఖర్చు చేసే ప్రతి రూపాయి దేశ భవిష్యత్తుపై పెట్టే పెట్టుబడిగా భావించాలి.

నేటి బాలలకు సురక్షితమైన బాల్యాన్ని, నాణ్యమైన విద్యను, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని, సమాన అవకాశాలను అందించగలిగితేనే రేపటి భారతదేశం బలమైన దేశంగా ఎదుగుతుంది. బాలల దినోత్సవం నాడు మనం తీసుకోవాల్సిన అసలైన సంకల్పం

బాలల రక్షణకు భరోసా..
చైల్డ్‌లైన్ 1098

CHILD LINE 1098 NIGHT & DAY

బాలల హక్కులకు భంగం కలిగినప్పుడు, ఆపదలో చిక్కుకున్నప్పుడు అండగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం చైల్డ్‌లైన్ 1098 సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇది పిల్లల కోసం ఏర్పాటు చేసిన 24 గంటల ఉచిత అత్యవసర సహాయ నంబర్. బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, బాలలపై వేధింపులు, అక్రమ రవాణా, నిరాదరణ, తప్పిపోయిన చిన్నారులు, అనాథ పిల్లలు వంటి సమస్యలు ఎదురైనప్పుడు 1098కు ఫోన్ చేసి సహాయం కోరవచ్చు. బాధిత చిన్నారులకు రక్షణ కల్పించడం, అవసరమైన వైద్య సహాయం, కౌన్సెలింగ్, పునరావాస సేవలు అందించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారు. ప్రస్తుతం ఈ సేవలు కేంద్ర ప్రభుత్వ 'మిషన్ వాత్సల్య' పథకం కింద రాష్ట్ర, జిల్లా యంత్రాంగాల సమన్వయంతో పనిచేస్తున్నాయి. అత్యవసర స్పందన వ్యవస్థ 112తోనూ అనుసంధానమయ్యాయి.

ఒక్కటే.. ఏ చిన్నారి ఆకలితో నిద్రపోకూడదు.. ఏ బాలుడు చదువుకు దూరం కాకూడదు.. ఏ బాలిక వివక్షకు గురికాకూడదు.. ఏ చిన్నారి భయంతో బతకకూడదు. బాల్యాన్ని కాపాడటం అంటే దేశ భవిష్యత్తును కాపాడటమే. ఆ బాధ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించినప్పుడే నవంబర్ 14 వేడుకలకు నిజమైన సార్థకత చేకూరుతుంది.

ఓడినా.. మనసులు గెలిచిన కోహ్లీ!

- ఆరు వికెట్లు తీసిన మ్యాట్ హెన్రీకి టీమిండియా జెర్సీ బహుమతి..

వైరల్‌గా మారిన వీడియో



న్యూఢిల్లీ: క్రికెట్ మైదానంలో ప్రత్యర్థులపై దూకుడుగా ఆడే టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ.. మైదానం బయట తన ప్రత్యేక వ్యక్తిత్వంతో మరోసారి అభిమానుల మనసులు గెలుచుకున్నాడు. న్యూజిలాండ్‌తో జరిగిన నాలుగో వన్డేలో భారత జట్టు ఘోర పరాజయం పాలైనప్పటికీ, అద్భుత బౌలింగ్‌తో చెలరేగిన కివీస్ పేసర్ మ్యాట్ హెన్రీని కోహ్లీ ప్రత్యేకంగా అభినందించాడు. మ్యాచ్ అనంతరం హెన్రీకి తన టీమిండియా జెర్సీని బహుమతిగా అందజేశాడు. ఈ హృదయపూర్వక సన్నివేశానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.ఈ మ్యాచ్‌లో మ్యాట్ హెన్రీ భారత బ్యాటర్లకు చుక్కలు చూపించాడు. తన పదునైన బంతులతో టీమిండియా టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చాడు. ముఖ్యంగా ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్‌లను డకౌట్ చేసి భారత జట్టుకు కోలుకోలేని దెబ్బతీశాడు. అనంతరం కూడా తన బౌలింగ్‌తో భారత బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. మొత్తం 9.4 ఓవర్లలో 27 పరుగులు మాత్రమే ఇచ్చి ఆరు వికెట్లు పడగొట్టి న్యూజిలాండ్ విజయంలో కీలక పాత్ర పోషించాడు.అంతకుముందు న్యూజిలాండ్ బ్యాటింగ్‌లో విల్ యంగ్ అద్భుత శతకంతో ఆకట్టుకున్నాడు. 108 బంతుల్లో 125 పరుగులు చేసి జట్టు భారీ స్కోరు సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. దీంతో న్యూజిలాండ్ 333 పరుగుల లక్ష్యాన్ని భారత్ ముందుంచింది. భారీ లక్ష్య ఛేదనలో భారత బ్యాటింగ్ పూర్తిగా విఫలమైంది. హెన్రీ ధాటికి టాప్ ఆర్డర్ కుప్పకూలడంతో పాటు మిగతా బ్యాటర్లు కూడా పెద్దగా ప్రతిఘటించలేకపోయారు. చివరకు భారత్ 89 పరుగులకే ఆలౌటై 244 పరుగుల భారీ తేడాతో ఓటమి చవిచూసింది.అయితే మ్యాచ్ ఫలితంతో సంబంధం లేకుండా కోహ్లీ చూపిన క్రీడాస్ఫూర్తి అందరి దృష్టిని ఆకర్షించింది. తన వికెట్ తీసిన ప్రత్యర్థి బౌలర్‌ను అభినందిస్తూ జెర్సీని బహుమతిగా ఇవ్వడం అతడి గొప్ప మనసుకు నిదర్శనమని అభిమానులు ప్రశంసిస్తున్నారు. ఆటలో గెలుపోటములు సహజమని, ప్రత్యర్థి ప్రతిభను గుర్తించి గౌరవించడం నిజమైన క్రీడాస్ఫూర్తి అని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.మైదానంలో ఎంత దూకుడుగా కనిపించినా, ప్రత్యర్థి ఆటగాళ్ల ప్రతిభను గుర్తించి అభినందించడంలో కోహ్లీ ఎప్పుడూ ముందుంటాడు.

గతంలోనూ పలువురు అంతర్జాతీయ క్రికెటర్లకు తన జెర్సీలను బహుమతిగా అందించిన సందర్భాలున్నాయి. తాజాగా మ్యాట్ హెన్రీకి జెర్సీ అందించడం మరోసారి కోహ్లీ వ్యక్తిత్వాన్ని చాటిచెప్పింది. దీంతో మ్యాచ్‌లో భారత్ ఓడినా.. క్రీడాస్ఫూర్తితో కోహ్లీ అభిమానుల హృదయాలను గెలుచుకున్నాడనే ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

మైనపు విగ్రహంగా హర్మన్‌ప్రీత్ కౌర్!

- జైపూర్‌లో ప్రత్యేక గౌరవం.. మహిళా క్రికెట్‌కు చారిత్రక గుర్తింపు



జైపూర్: భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌కు అరుదైన గౌరవం దక్కింది. రాజస్థాన్‌లోని జైపూర్ నహర్‌గఢ్ కోటలో ఉన్న హిస్టారికా మ్యూజియంలో ఆమె మైనపు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం (నవంబర్ 13) జరిగిన కార్యక్రమంలో హర్మన్‌ప్రీత్ స్వయంగా తన విగ్రహాన్ని ఆవిష్కరించారు. తొలిసారిగా తన మైనపు ప్రతిమను చూసిన ఆమె ఈ గౌరవం తనకు ఎంతో సంతోషాన్ని, గర్వాన్ని కలిగించిందని తెలిపారు.2025 నవంబర్‌లో హర్మన్‌ప్రీత్ నాయకత్వంలో భారత మహిళా జట్టు తొలిసారిగా వన్డే ప్రపంచకప్‌ను గెలుచుకుని చరిత్ర సృష్టించింది. ఈ అద్భుత విజయానికి గుర్తింపుగా జైపూర్ వైక్స్ మ్యూజియం నిర్వాహకులు ఆమె విగ్రహాన్ని రూపొందించాలని నిర్ణయించారు. సుమారు ఏడాది పాటు శ్రమించి కళాకారులు ఈ విగ్రహాన్ని తయారు చేశారు.ఈ సందర్భంగా హర్మన్‌ప్రీత్ మాట్లాడుతూ.. తన విగ్రహాన్ని ఏర్పాటు చేసిన కళాకారులకు కృతజ్ఞతలు తెలిపారు.

సచిన్ టెండూల్కర్, మహేంద్రసింగ్ ధోనీ వంటి దిగ్గజ క్రికెటర్ల సరసన తన విగ్రహం ఉండటం గొప్ప గౌరవంగా భావిస్తున్నానన్నారు. భవిష్యత్తులో ఈ విగ్రహం యువ క్రికెటర్లకు, ముఖ్యంగా అమ్మాయిలకు స్ఫూర్తినిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రపంచకప్ విజయం మహిళా క్రికెట్‌లో కొత్త అధ్యాయానికి నాంది పలికిందని హర్మన్‌ప్రీత్ పేర్కొన్నారు. 1983లో భారత పురుషుల జట్టు ప్రపంచకప్ గెలిచిన తర్వాత దేశంలో క్రికెట్‌కు ఆదరణ పెరిగినట్లే, మహిళల ప్రపంచకప్ విజయం కూడా మహిళా క్రికెట్ రూపురేఖలను మార్చగలదని అభిప్రాయపడ్డారు. ఈ గౌరవం భారత మహిళా క్రికెట్ విజయానికి మరో గుర్తింపుగా నిలిచింది.



89 పరుగులకే భారత్ చిత్తు..

గంభీర్ తీవ్ర అసంతృప్తి!

- **బ్యాటర్ల వైఫల్యంపై కోచ్ ఆగ్రహం.. ప్రపంచకప్‌కు ముందే గుణపాఠం నేర్చుకోవాలని సూచన**

మౌంట్ మాంగనూయి, నవంబర్ 13: న్యూజిలాండ్‌తో జరిగిన నాలుగో వన్డేలో భారత జట్టు ఘోర పరాజయాన్ని చవిచూసింది. 334 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా కేవలం 89 పరుగులకే కుప్పకూలింది. దీంతో 244 పరుగుల తేడాతో న్యూజిలాండ్ ఘన విజయం సాధించింది. భారత బ్యాటర్ల పేలవ ప్రదర్శనపై ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కీలకమైన మ్యాచ్‌లో బ్యాటర్లు కనీస పోరాటం కూడా చేయకపోవడం జట్టు శిబిరంలో ఆందోళన కలిగించింది.మ్యాచ్ అనంతరం గంభీర్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడలేని బంతులంటూ ఏమీ ఉండవని వ్యాఖ్యానించారు. ప్రత్యర్థి బౌలర్లు మంచి ప్రాంతాల్లో బంతులు వేసినప్పుడు వాటిని సమర్థంగా ఎదుర్కొనే బాధ్యత బ్యాటర్లపై ఉంటుందని స్పష్టం చేశారు. వికెట్లు వరుసగా కోల్పోతూ తక్కువ స్కోరుకే ఆలౌట్ కావడం ఆమోదయోగ్యం కాదని అభిప్రాయపడ్డారు.బ్యాటింగ్‌లో నిలకడ లేకపోవడం జట్టుకు పెద్ద సమస్యగా మారిందని, ప్రతి ఆటగాడు తన బాధ్యతను గుర్తించాలని సూచించారు. క్రీజులో ఎక్కువ సమయం గడపడం, పరిస్థితులకు అనుగుణంగా ఆడటం నేర్చుకోవాలని పేర్కొన్నారు. ప్రత్యర్థి బౌలింగ్‌ను ఎదుర్కొనేందుకు అవసరమైన మానసిక సంసిద్ధతను పెంచుకోవాలని చెప్పారు.వచ్చే ఏడాది దక్షిణాఫ్రికాలో జరగనున్న ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే జట్టు లోపాలను సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉందని గంభీర్ పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితులు ప్రపంచకప్‌లోనూ ఎదురయ్యే అవకాశం ఉందని, వాటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు ఆటగాళ్లు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ ఘోర పరాజయం భారత జట్టుకు హెచ్చరికగా మారింది.

యువ ఒలింపిక్స్‌లో అంబేకర్ చరిత్ర!

- భారత్‌కు తొలి బాక్సింగ్ స్వర్ణం..

ఐర్లాండ్ బాక్సర్‌పై ఉత్కంఠ విజయం



డకార్, నవంబర్ 13: యువ ఒలింపిక్స్ బాక్సింగ్‌లో భారత యువ క్రీడాకారుడు ఎల్. అంబేకర్ మీతై చరిత్ర సృష్టించాడు. సెనెగల్‌లోని డకార్‌లో జరుగుతున్న 2026 యువ ఒలింపిక్స్‌లో పురుషుల 50 కిలోల విభాగంలో స్వర్ణ పతకం సాధించాడు. ఐర్లాండ్‌కు చెందిన క్రిస్టియన్ జుబానీతో జరిగిన ఫైనల్ పోరులో 3-2 తేడాతో విజయం సాధించి భారత్‌కు ఈ పోటీల చరిత్రలో తొలి బాక్సింగ్ స్వర్ణాన్ని అందించాడు.మణిపూర్‌కు చెందిన అంబేకర్ ఫైనల్‌లో ఆరంభం నుంచే గట్టి పోటీ ఎదుర్కొన్నాడు. తొలి రౌండ్‌లో ప్రత్యర్థి ఆధిపత్యం ప్రదర్శించినప్పటికీ, రెండో రౌండ్ నుంచి అంబేకర్ పుంజుకున్నాడు. చివరి రౌండ్‌లో మరింత దూకుడుగా ఆడి న్యాయనిర్ణేతల మద్దతు పొందాడు. దీంతో 3-2 స్ప్లిట్ నిర్ణయంతో విజయం ఖరారు చేసుకున్నాడు. ఫైనల్‌కు చేరుకునే క్రమంలోనూ అంబేకర్ అద్భుత ప్రదర్శన చేశాడు. క్వార్టర్ ఫైనల్‌లో నమీబియా బాక్సర్ అబ్రహం కలెంగాను తొలి రౌండ్‌లోనే ఓడించాడు. సెమీఫైనల్‌లో కొలంబియాకు చెందిన ఇజోన్ జెఫ్రీ గలియా అరెవాలోపై 5-0తో ఘన విజయం సాధించి ఫైనల్‌కు చేరుకున్నాడు.ఈ విజయంతో యువ ఒలింపిక్స్ బాక్సింగ్‌లో భారత్ ఎన్నడూ సాధించని ఘనతను అంబేకర్ అందించాడు. గతంలో 2010 యువ ఒలింపిక్స్‌లో శివ థాపా రజతం, వికాస్ కృష్ణన్ కాంస్య పతకం సాధించగా.. ఇప్పుడు అంబేకర్ స్వర్ణం గెలిచి భారత బాక్సింగ్ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని లిఖించాడు. మరోవైపు భారత మహిళా బాక్సర్ గుంజన్ కూడా 48 కిలోల విభాగంలో స్వర్ణం సాధించడంతో భారత బాక్సింగ్‌కు ఒకే రోజు రెండు పతకాలు దక్కాయి.


అర్ష్‌దీప్‌కు ఒకేరోజు డబుల్ ధమాకా!



న్యూఢిల్లీ, నవంబర్ 13: టీమిండియా పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌కు ఒకేరోజు రెండు శుభవార్తలు అందాయి. ఐపీఎల్ ట్రేడింగ్‌లో భాగంగా పంజాబ్ కింగ్స్ నుంచి ముంబై ఇండియన్స్ జట్టులోకి మారిన అతడు.. మరోవైపు తన ప్రేయసి, నటి సమ్రీన్ కౌర్‌తో నిశ్చితార్థం చేసుకున్నాడు. దీంతో అర్ష్‌దీప్ ఆనందంలో మునిగిపోయాడు.ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు జరిగిన ట్రేడింగ్‌లో అర్ష్‌దీప్ సుమారు రూ.18 కోట్ల ఒప్పందంతో ముంబై ఇండియన్స్ జట్టులోకి వెళ్లాడు. గత ఎనిమిది సీజన్లుగా పంజాబ్ కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహించిన అతడు, ఇప్పుడు కొత్త జట్టుతో తన ప్రయాణాన్ని కొనసాగించనున్నాడు.మరోవైపు న్యూజిలాండ్ పర్యటనలో ఉన్న అర్ష్‌దీప్ తన చిరకాల ప్రేయసి సమ్రీన్ కౌర్‌తో నిశ్చితార్థం చేసుకున్నాడు. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలను ఇద్దరూ సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. అర్ష్‌దీప్ మోకాళ్లపై కూర్చొని సమ్రీన్‌కు ఉంగరం తొడుగుతున్న ఫొటోలు అభిమానులను ఆకట్టుకున్నాయి. దీంతో క్రికెట్ అభిమానులు, పలువురు ప్రముఖులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.సమ్రీన్ కౌర్ నటి, మోడల్‌గా గుర్తింపు పొందింది. ఫెమినా మిస్ ఇండియా పోటీల్లో పాల్గొన్న ఆమె పలు హిందీ, పంజాబీ చిత్రాలు, సంగీత వీడియోల్లో నటించింది. ఇలా ఒకేరోజు క్రికెట్ కెరీర్‌లో కొత్త మలుపు, వ్యక్తిగత జీవితంలో కొత్త బంధం ఏర్పడటంతో అర్ష్‌దీప్‌కు ఈ రోజు ప్రత్యేకంగా నిలిచింది.

సచిన్ రికార్డును సమం చేసిన విరాట్ కోహ్లీ!

న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో డకౌట్.. వన్డేల్లో 20వ సారి ఖాతా తెరవకుండానే వెనుదిరిగిన స్టార్ బ్యాటర్



మౌంట్ మాంగనూయి, నవంబర్ 13: టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఖాతాలో అనుకోని రికార్డు చేరింది. న్యూజిలాండ్‌తో జరిగిన నాలుగో వన్డేలో పరుగులేమీ చేయకుండానే పెవిలియన్ చేరిన కోహ్లీ.. భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న అనవసర రికార్డును సమం చేశాడు. వన్డే క్రికెట్‌లో భారత్ తరఫున అత్యధికసార్లు డకౌట్ అయిన ఆటగాళ్ల జాబితాలో సచిన్‌తో కలిసి అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఈ మ్యాచ్‌లో కోహ్లీ నాలుగు బంతులు ఎదుర్కొని పరుగులేమీ చేయకుండానే న్యూజిలాండ్ పేసర్ మాట్ హెన్రీ బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. న్యూజిలాండ్ నిర్దేశించిన 334 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన భారత జట్టుకు ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ రోహిత్ శర్మ తొలి బంతికే డకౌట్‌గా వెనుదిరిగాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కోహ్లీపై అభిమానులు భారీ ఆశలు పెట్టుకున్నప్పటికీ, అతడు కూడా ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరడంతో భారత శిబిరంలో నిరాశ నెలకొంది. మాట్ హెన్రీ తన బౌలింగ్‌తో భారత టాప్ ఆర్డర్‌ను తీవ్రంగా ఇబ్బంది పెట్టాడు. మొదట బయటకు వెళ్తున్న బంతులతో కోహ్లీని పరీక్షించిన హెన్రీ, ఆ తర్వాత లోపలికి దూసుకొచ్చే బంతితో అతడిని బోల్తా కొట్టించాడు. కోహ్లీ బ్యాట్‌ను దాటిన బంతి నేరుగా వికెట్లను పడగొట్టింది.ఈ వికెట్‌తో వన్డే క్రికెట్‌లో కోహ్లీ డకౌట్ల సంఖ్య 20కి చేరింది.

సచిన్ టెండూల్కర్ తన వన్డే కెరీర్‌లో 463 మ్యాచ్‌లు ఆడి 20 సార్లు పరుగులేమీ చేయకుండానే ఔటయ్యాడు. కోహ్లీ మాత్రం 321 మ్యాచ్‌ల్లోనే ఈ సంఖ్యను చేరుకోవడం గమనార్హం. ఇద్దరూ ఒకే సంఖ్యలో డకౌట్లు నమోదు చేసినప్పటికీ, కోహ్లీ తక్కువ మ్యాచ్‌ల్లోనే ఈ రికార్డును సమం చేశాడు.భారత్ తరఫున వన్డేల్లో అత్యధిక డకౌట్ల జాబితాలో కోహ్లీ, సచిన్ చెరో 20 డకౌట్లతో తొలి స్థానంలో ఉండగా, మాజీ బౌలర్ జవగళ్ శ్రీనాథ్ 19 డకౌట్లతో తర్వాతి స్థానంలో ఉన్నాడు. అనిల్ కుంబ్లే, రోహిత్ శర్మ చెరో 18 సార్లు డకౌట్ అయ్యారు. క్రికెట్ చరిత్రలో ఎన్నో గొప్ప రికార్డులు సాధించిన కోహ్లీకి ఈ రికార్డు మాత్రం చేదు అనుభవంగా మిగిలింది. న్యూజిలాండ్ బౌలర్ల ధాటికి భారత టాప్ ఆర్డర్ కుప్పకూలడం, కీలక ఆటగాళ్లు త్వరగా వికెట్లు కోల్పోవడం జట్టు ప్రదర్శనపై ప్రశ్నలు లేవనెత్తింది.



తెలుగు ఆడియన్స్ పల్స్ పట్టేసిన దుల్కర్..

మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ తెలుగు.. ప్రేక్షకులకు బాగా దగ్గరవుతున్నారు. కొంతమంది తెలుగు హీరోల కన్నా కూడా ఈయనకి అభిమానులు ఎక్కువగా ఉండటం విశేషం. అయితే దీనికి కారణం కేవలం సినిమాలు మాత్రమే కాదు. ఆయన ఎంచుకునే కథలు, పాత్రలు, అభిమానులతో మెలిగే విధానం కూడా అయింది తెలుగు ప్రేక్షకులకు ఎక్కువ దగ్గర చేస్తున్నాయి. సాధారణంగా ఒక భాషకు చెందిన హీరో మరో భాషలో గుర్తింపు తెచ్చుకోవాలంటే అక్కడి ప్రేక్షకులకు చాలా దగ్గర అవ్వాలి. వారి అభిరుచులకు తగ్గ సినిమాలు చేయడంతో పాటు, సినిమా ప్రమోషన్లకు కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ విషయం దుల్కర్ సల్మాన్ బాగా అర్థం చేసుకున్నారు. తెలుగు సినిమాలు చేస్తున్నప్పటి నుంచే ఇక్కడి ప్రేక్షకులతో అనుబంధాన్ని పెంచుకోవడానికి ఆయన ప్రయత్నిస్తున్నారు. ఇంటర్వ్యూలలో తెలుగులో మాట్లాడుతూ ఉండడం.. సినిమా ప్రమోషన్లలో చురుగ్గా పాల్గొనడం ఆయనకు మరింత ప్లస్ అవుతోంది. మరోవైపు దుల్కర్ సల్మాన్ తీసే సినిమాలు కూడా.. ఆయనకు పాపులారిటీ పెంచుతూనే వస్తున్నాయి . హీరో అంటే భారీ యాక్షన్ సన్నివేశాలు, ఎలివేషన్లు ఉండాలనే లెక్కలకు దుల్కర్ ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వరు. కథలో తన పాత్రకు ఎంత ప్రాధాన్యత ఉంది, ఆ పాత్ర ప్రేక్షకుల మనసుల్లో ఎంతకాలం నిలిచిపోతుంది అనే విషయాలపై దృష్టి పెడతారు. అందుకే మహానటి, సీతారామం, లక్కీ భాస్కర్ వంటి విభిన్నమైన సినిమాలతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇప్పుడు ఆకాశంలో ఒక తార సినిమాతో మరోసారి తెలుగు ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. నవంబర్ 20న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సినిమా కూడా చాలావరకు.. దుల్కర్ సల్మాన్ గత తెలుగు సినిమాల లాగానే.. కంటెంట్ చాలా స్ట్రాంగ్ గా ఉండేలా కనిపిస్తోంది. నిజానికి మరో భాషలో స్టార్‌డమ్ సంపాదించడం అంత సులభం కాదు. కానీ దుల్కర్ తన సినిమా సెలక్షన్, తన ప్రమోషన్ స్ట్రాటజీ ద్వారా.. ఈ విషయాన్ని తేలిక గానే చేసేసారు. ఇక ఇదే విషయం మన తెలుగు హీరోలు కూడా దుల్కర్ సల్మాన్ దగ్గర నుంచి నేర్చుకోవడం చాలా అవసరం.

అల్లు అర్జున్ భార్య స్నేహారెడ్డికి అరుదైన గౌరవం

'బౌలీ ఆర్ట్ సంఘం' చైర్‌పర్సన్‌గా అల్లు స్నేహారెడ్డి నియామకం



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ భార్య, వ్యాపారవేత్త అల్లు స్నేహారెడ్డికి కళా, సాంస్కృతిక రంగాల్లో అరుదైన గౌరవం దక్కింది. ప్రతిష్టాత్మక 'బౌలీ ఆర్ట్ సంఘం' కల్చర్ అండ్ హెరిటేజ్ విభాగానికి ఫౌండింగ్ చైర్‌పర్సన్‌గా ఆమె నియమితులయ్యారు. భారతదేశంలోనే మొట్టమొదటి 'స్టెప్‌వెల్ ఆర్ట్ బినాలే'గా గుర్తింపు పొందిన ఈ ఉద్యమానికి ఆమె ప్రధాన సారథిగా వ్యవహరించనున్నారు.

దక్కన్ ప్రాంతంలో, ముఖ్యంగా హైదరాబాద్ పరిసరాల్లో ఉన్న పురాతన మెట్ల బావుల (బావోలీలు) చారిత్రక, పర్యావరణ విశిష్టతను నేటి తరానికి చాటిచెప్పడమే ఈ సంస్థ ప్రధాన లక్ష్యం. 'ది రెయిన్‌వాటర్ ప్రాజెక్ట్'కు చెందిన కల్పనా రమేశ్, 'ఏక్ చిత్ర'కు చెందిన అన్నపూర్ణ మాదిపాడిగ సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. ఈ పురాతన బావులను కళా వేదికలుగా తీర్చిదిద్ది ప్రజల్లో అవగాహన పెంచేందుకు స్నేహారెడ్డిని ఈ ప్రాజెక్ట్ ముఖచిత్రంగా ఎంపిక చేశారు.

ఈ క్రమంలో డిసెంబర్ 1వ తేదీ నుంచి జనవరి 10 వరకు దాదాపు 40 రోజుల పాటు భారీ స్థాయిలో బౌలీ ఆర్ట్ ఫెస్టివల్ నిర్వహించనున్నారు. బన్సీలాల్‌పేట్, గోల్కొండ, రాష్ట్రపతి నిలయం, ఫలక్‌నుమా తదితర 13కు పైగా చారిత్రక ప్రాంతాల్లో 200 మందికి పైగా కళాకారులతో ప్రదర్శనలు, చర్చలు ఏర్పాటు చేయనున్నారు.ఈ బాధ్యతలపై స్నేహారెడ్డి స్పందిస్తూ... "బౌలీ ఆర్ట్ సంఘంలో ఈ కొత్త బాధ్యత చేపట్టడం చాలా సంతోషంగా ఉంది. మన నగరం యొక్క చరిత్ర, వారసత్వ సంపదపై ముఖ్యంగా యువతరంలో మరింత అవగాహన పెంచేందుకు ఈ ప్రాజెక్ట్ ఒక గొప్ప వేదికగా నిలుస్తుంది. భావితరాల కోసం మన సంస్కృతిని కాపాడే దిశగా ఇది ఒక అర్థవంతమైన అడుగు" అని పేర్కొన్నారు.


క్యాన్సర్‌ను జయించిన మోనాల్ గజ్జర్

సర్జరీ తర్వాత ఎమోషనల్ పోస్ట్!



సినిమా తారల జీవితాలు బయటకు ఎంతో అందంగా కనిపిస్తాయి. కానీ కెమెరా వెనుక వారు ఎదుర్కొనే వ్యక్తిగత సమస్యలు.. ఆరోగ్య ఇబ్బందులు చాలామందికి తెలియవు. తాజాగా టాలీవుడ్ నటి.. బిగ్‌బాస్ ఫేమ్ మోనాల్ గజ్జర్ తన ఆరోగ్యానికి సంబంధించిన విషయాన్ని వెల్లడించి అభిమానులను షాక్‌కు గురిచేశారు. తనకు పాపిల్లరీ థైరాయిడ్ క్యాన్సర్ ఉన్నట్లు వైద్య పరీక్షల్లో తేలిందని.. ఈ మధ్యనే శస్త్రచికిత్స చేయించుకున్నట్లు ఆమె సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ప్రస్తుతం సర్జరీ విజయవంతంగా పూర్తయిందని..క్రమంగా కోలుకుంటున్నానని తెలిపారు. ూశ్రీంశీ =ఘఎ – రాజమౌళి ఆలోచన సరైనదేనా? మోనాల్ గజ్జర్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. అల్లరి నరేష్ హీరోగా నటించిన సుడిగాడు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన ఆమె, ఆ తర్వాత బ్రదర్ ఆఫ్ బొమ్మాలి వంటి చిత్రాల్లోనూ నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. సినిమాలతో పాటు టెలివిజన్ రంగంలోనూ తనదైన ముద్ర వేశారు. ముఖ్యంగా తెలుగు బిగ్‌బాస్ సీజన్ 4లో పాల్గొనడంతో ఆమెకు మరింత పాపులారిటీ వచ్చింది. ఈ షో ద్వారా బుల్లితెర ప్రేక్షకులకు కూడా దగ్గరయ్యారు. అనంతరం బెల్లంకొండ శ్రీనివాస్ నటించిన అల్లుడు అదుర్స్ సినిమాలో ఒక ఐటమ్ సాంగ్లో కనిపించి అలరించారు. అయితే తాజాగా ఆమె పంచుకున్న ఆరోగ్య సమాచారం మాత్రం అభిమానులను కలచివేసింది. తనకు పాపిల్లరీ థైరాయిడ్ క్యాన్సర్ ఉన్నట్లు గుర్తించడంతో వైద్యుల సలహా మేరకు ఆపరేషన్ చేయించుకున్నట్లు మోనాల్ తెలిపారు. ఈ సమస్యను ఎదుర్కొని ప్రస్తుతం కోలుకుంటున్నానని చెప్పడం అభిమానులకు కొంత ఊరటనిచ్చింది. తన ఆరోగ్య పరిస్థితి గురించి బహిరంగంగా మాట్లాడటం ద్వారా క్యాన్సర్‌పై అవగాహన కల్పించే ప్రయత్నం కూడా చేశారు. ఈ క్రమంలో ఈ నటి..జీవితంలో కెరీర్, కుటుంబం, ఇతర బాధ్యతలతో ఎంత బిజీగా ఉన్నా ఆరోగ్యాన్ని మాత్రం నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. శరీరంలో ఏవైనా అసాధారణ మార్పులు కనిపించినా, ఆరోగ్యంపై సందేహాలు ఉన్నా ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని కోరారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం కూడా ఎంతో అవసరమని గుర్తుచేశారు. అంతేకాదు, మహిళల్లో క్యాన్సర్ నివారణపై అవగాహన పెంచేందుకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ప్రాముఖ్యతను కూడా ప్రస్తావించారు. ముఖ్యంగా సర్వైకల్ క్యాన్సర్ నివారణకు సంబంధించి సరైన వైద్య సలహా తీసుకోవాలని తెలిపింది. ఆమె చేసిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

కంగనా రనౌత్ 'స్కేరీ పిక్చర్' టైటిల్ పోస్టర్ విడుదల చేసిన రానా దగ్గుబాటి.. బాలీవుడ్ లో రవిబాబు ఎంట్రీ



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న హారర్ చిత్రం 'స్కేరీ పిక్చర్'. ఈ సినిమాకు సంబంధించిన టైటిల్ పోస్టర్‌ను ప్రముఖ నటుడు రానా దగ్గుబాటి ఈరోజు అధికారికంగా విడుదల చేశారు. సురేష్ ప్రొడక్షన్స్, ఫ్లయింగ్ ఫ్రాగ్స్, స్పిరిట్ మీడియా పతాకాలపై దగ్గుబాటి సురేష్ బాబు, రవిబాబు ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

తెలుగులో 'అనసూయ', 'అవును' వంటి విభిన్నమైన హారర్ థ్రిల్లర్లతో మెప్పించిన దర్శకుడు రవిబాబు, ఈ సినిమా ద్వారా హిందీ చిత్రసీమలోకి దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు. రానా దగ్గుబాటి తన సోషల్ మీడియా ఖాతా ద్వారా ఈ టైటిల్ పోస్టర్‌ను పంచుకుంటూ... "ఒక కొత్త పీడకల మొదలుకాబోతోంది" అని పేర్కొన్నారు.భారతదేశంలో హారర్ కథలకు మంచి ఆదరణ ఉందని, దేశంలోని విభిన్న ప్రాంతాల భయాలు, కథలను వెండితెరపైకి తెచ్చే దర్శకులకు సురేష్ ప్రొడక్షన్స్, స్పిరిట్ మీడియా ద్వారా నిరంతర మద్దతు అందిస్తామని రానా తెలిపారు. సైకలాజికల్, క్రీచర్, హారర్-కామెడీ వంటి అన్ని రకాల సబ్-జోనర్లను ప్రోత్సహించేలా ఒక ప్రత్యేక వ్యవస్థను నిర్మించడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు.గతంలో 'రాజ్: ది మిస్టరీ కంటిన్యూస్', 'చంద్రముఖి 2' వంటి చిత్రాలలో నటించిన కంగనా రనౌత్, మరోసారి ఈ పూర్తి స్థాయి హారర్ చిత్రంతో ప్రేక్షకులను భయపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఈ సినిమాను 2027లో థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం స్పష్టం చేసింది. పూర్తి తారాగణం, విడుదల తేదీకి సంబంధించిన ఇతర వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు.



ఏకంగా 22 కిలోల బరువు తగ్గిన కీరవాణి ఎక్స్‌లో పంచుకున్న అనుపమ్ ఖేర్

ఆస్కార్ విజేత, ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి శారీరకంగా పూర్తిగా మారిపోయాడు. ఏకంగా 22 కిలోల బరువు తగ్గి అందరినీ ఆశ్చర్యపరిచాడు. తాజాగా హైదరాబాద్‌లో ఆయనను కలిసిన బాలీవుడ్ సీనియర్ నటుడు అనుపమ్ ఖేర్ ఈ మార్పును చూసి ఫిదా అయ్యాడు. కీరవాణి పట్టుదల, క్రమశిక్షణ నిజంగా స్ఫూర్తిదాయకమంటూ ప్రశంసలు కురిపించాడు. బరువు తగ్గిన తర్వాత ఆయన మరింత ఉత్సాహంగా, ఆత్మవిశ్వాసంతో కనిపిస్తున్నాడని కొనియాడాడు. హైదరాబాద్ పర్యటనలో కీరవాణిని కలిసిన అనుపమ్ ఖేర్.. ఆ సందర్భానికి సంబంధించిన కొన్ని ఫొటోలను తన 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నాడు. కీరవాణి 22 కిలోల బరువు తగ్గడం అద్భుతమైన విషయమని పేర్కొన్నాడు. ఆయన నడకలోనూ కొత్త ఉత్సాహం కనిపించిందని, ఎంతో సంతోషంగా, ఆత్మవిశ్వాసంతో ఉన్నాడని తెలిపాడు. సంగీతంలో అద్భుతాలు సృష్టించిన కీరవాణి.. ఇప్పుడు పట్టుదల, ఏకాగ్రతతో ఏదైనా సాధించవచ్చని నిరూపించాడని ప్రశంసించాడు. ఆయన జీవితంలో ప్రారంభమైన ఈ కొత్త ప్రయాణం మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించాడు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613